# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 7, మార్చి 2025 | 16 పేజీలు




## విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం




16లో.. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

2లో..



### గిరిజనుల మెడపై జివర్తి బిటి

# మొక్కజొన్న కత్తి...

మన్యంలో హైటెక్ మాయగాడు..

మొక్కజొన్న లో విషపు లక్షణాలు..

ఏజెన్సీని అనుకూలంగా మార్చుకున్న విత్తన కంపెనీలు..

మొక్కజొన్న సాగుతో రైతులు అనారోగ్యం పాలు..

బహుళజాతి బిటీ విత్తన కంపెనీలకు "మన్యం" ప్రాంతం ప్రయోగశాలగా మారిందా...



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త:**
ఏజెన్సీ ప్రాంతాలే టార్గెట్ చేసుకొని జివర్తి బీటీ మొక్కజొన్న దందా సాగిస్తున్నారు.ఆ ప్రాంతంలో బహుళ జాతి విత్తన కంపెనీలు జివర్తి బ్రాండ్ తో ఈ అక్రమ దందా చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు."మన్యం"లో మాయచేస్తూ హైటెక్ మోసం చేస్తూన్న కేటుగాళ్లకు గోదావరి పరివాహ ప్రాంతంలో ఉన్న గిరిజనుల ఆర్థిక అవసరాలే తమ పెట్టుబడిగా మార్చుకొనిరైతుల శ్రమను దోచుకుంటున్నారు.

**బహుళజాతి విత్తన కంపెనీలకు మన్యం ప్రాంతం ప్రయోగశాలగా మారిందా...?**

బహుళ జాతి విత్తన ఉత్పత్తి కంపెనీలు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల భూములను ప్రయోగశాలగా ఎంచుకున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ నిబంధనలను కాలరాస్తూ ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బహుళ జాతి బ్రాండ్ మొక్కజొన్న విత్తనాల సాగు ప్రజల్లో భయాందోళన..



2లో..



### ఏడారిగా మారిన

# పంటపొలాలు

- నీటి ఎద్దడితో ఎండిపోతున్న వరిపొలాలు
- కన్నీటి పర్యాంతం అవుతున్న రైతన్నలు
- దీనస్థితిలో ఒ మహిళా రైతు ఆవేదన

మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త: ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ విప్ రైతులు సాగుచేసే పంటపొలాల చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని రైతులకు హామిలు ఇచ్చారని ఆ హామిలు నీటి మూటలు అయ్యాయని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వేసవికాలం సమీపించినందున నీరందక అనేక పంటపొలాలు ఎండిపోతున్నాయి. నీరు లేకపోవడంతో పంటపొలాలు ఎడారిని తలపిస్తున్నాయి. దీంతో రైతులకు ఎంచేయాలో తెలియక కన్నీటి పర్యాంతం అవుతున్నారు. ఎస్సారెస్పి జలాలు వదిలి వాటితో చెరువులు, కుంటలు నింపితే రైతుల బావుల్లోకి ఊటలు వచ్చి వార సాగు చేస్తున్న పంట పొలాలకు సకాలంలో నీరు అందేదని రైతులు వాపోతున్నారు.చెరువుల్లో కూడా నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బావుల్లో చుక్క నీరు కూడా ఉండడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జంగిలిగొండ శివారులో..

2లో..




16లో..

### డిజిటల్ యుగంలో కేసుల

# ఆన్లైన్ ఫైలింగ్ అతిముఖ్యం

**జిల్లా జడ్జ్, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :
నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి అనే అంశాల మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డిజిటల్ లిటరసీ అనేది

### తన పెంపుడు కుక్క చనిపోతే

### మంత్రి కొండా సురేఖ

# ఉద్వేగం

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :
తన చుట్టూ ఉన్న మనుషులతోనే కాదు... మూగ జీవాలతోనూ భావోద్వేగభరిత సత్సంబంధాలు నెరిపిన మనసున్న నేత మంత్రి కొండా సురేఖ. గురువారం ఉదయం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ గృహంలో తన పెంపుడు కుక్క హ్యాపీ ఆకస్మికంగా మృతి చెందింది. అల్లారు ముద్దు చూసుకున్న హ్యాపీ(పెంపుడు కుక్క) ఆకస్మిక మరణంతో సురేఖ కన్నీరుమున్నీ రైంది.



9లో..

# గిరిజనుల మెడపై జివర్తి బిటి మొక్కజొన్న కత్తి...





**మొదటిపేజీ తరువాయి**

కలిగిస్తోంది. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బీటీ మొక్కజొన్న సాగు చాటుగా సాగుతోంది. విత్తనోత్పత్తికి గిరిజనుల భూములలో వారినే కూలీలుగా మార్చుతున్నాయి. ఏజెన్సీ చట్టాలను బహుళ జాతి విత్తన కంపెనీలు ఏమార్చినాయి. బహుళ జాతి కంపెనీల పేరుతో స్థానికంగా ఉన్న గిరిజనేతర వ్యాపారులు బడా మోసానికి తెర లేపారు. గిరిజన ఆర్థిక అవసరాలే వారికి పెట్టుబడిగా మారింది.

### విత్తన కంపెనీల దందాకు ఆర్గనైజర్ల రాజకీయ ముసుగు..

విత్తన కంపెనీలు గిరిజన ఆవాస ప్రాంతాల్లో చాలా తెలివిగా వ్యవహరిస్తున్నాయి. ఏజెన్సీ చట్టాలతో చిక్కొందుకని అనుకున్నాయి . స్థానికంగా ఆర్థికంగా, రాజకీయంగా బలంగా ఉన్న వ్యక్తులను ఎంచుకున్నాయి. వారితో ఆర్గనైజర్ అవతారం ఎత్తించినట్లు తెలుస్తోంది. కోట్ల రూపాయల దందా కొనసాగించడానికి రాజకీయ ముసుగు వేసుకొని రైతులను దగా చేస్తున్నారు...

### అనారోగ్యం బారిన మన్యం పడుతున్న ప్రజలు..

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు అధికంగా ఉంటారు. తరతరాల నుండి మొక్కజొన్నలు సాగు చేసుకుని ఘటక తయారుచేసుకొని ఆహారంగా తినడం వారికి అలవాటు. ఇది గిరిజన గూడేలలో అనాదిగా వస్తున్న ఆచారమే. ఈ విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలు చేస్తున్న బీటి మొక్కజొన్న సాగు కారణంగా ప్రజల ఆర్థిక, ఆరోగ్య పరిస్థితులు కుదేలు అవుతున్నాయి. మొక్కజొన్న చేనులో పని చేస్తే రైతులతో పాటు, కూలీలు తీవ్ర అనారోగ్య పరిస్థితులు ఎదురుకుంటున్నారు. మొక్కజొన్న కంకులు తింటే పక్షవాతం వచ్చి మంచానికి పరిమతం అవుతున్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పై వైద్య పరీక్షలు చేపించాలని వైద్య నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం పైన ఇంతటి దుష్ప్రభావాన్ని కలిగించే వంగడాలను నిషేదించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# ఏడారిగా మారిన పంటపొలాలు

**మొదటిపేజీ తరువాయి**

ధర్మసోత్ మంగమ్మ తనకున్న రెండు ఎకరాల్లో వరి పంట సాగుచేసింది. ఇటీవల వేసవితాపం పెరుగడంతో భూగర్భ జలాలు తగ్గి పంటపొలాలకు ఎస్సారెస్పీ నీరందక ఎండిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన పొలంలో ఉన్న బావికి గంటన్నర మోటారు పెట్టగానే నీరు అయిపోతుందని ఆ నీరు మూలకు సరిపోవడం లేదని అన్నారు. రైతులు అప్పుచేసి వరి నాటు వేయగా పంట పొట్టకు వచ్చే దశలో నీరు అందకపోవడంతో పూర్తిగా వరిమల్లు బీటలు వారి పొలాలు ఎండిపోతున్నాయని దీంతో రైతులు ఏకరానికి ఒకంటికి సుమారుగా రూ.30వేల వరకు ఖర్చు వచ్చిందని పంటలు ఎండిపోవడంతో పెట్టుబడి పోయి నష్టాల ఊబిలో కూరుకపోయామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పశువులకు మేత, జంతువులకు నీరు దొరకకపోవడంతో అవి అలమటిస్తున్నాయని రైతులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వారు ఇచ్చిన హామిల మేరకు ఎస్సారెస్పీ జలాలను వదిలి పంటపొలాలకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

# పూణేలో టెక్నికల్ ఎక్స్పోజర్ విజిట్లో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు



*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 6 ప్రభాత వార్త*

ఖమ్మం మున్సిపల్ కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులు పూణేలోని టెక్నికల్ ఎక్స్పోజర్ విజిట్ ప్రోగ్రామ్‌లో భాగంగా, వారు డాక్టర్ నాయుడు ఎస్టీపి (115ఎంఎల్‌డి) ని సందర్శించారు, ఇది పూణేలోని 50 లక్షల జనాభాకు మురుగునీటిని నిర్వహించే అంత సౌకర్యం అంతమైన ది. ఇన్లెట్ చాంబర్, స్క్రీన్ ఛానల్, ఏరేషన్ చాంబర్, క్లోరిన్ కాంటాక్ట్ ట్యాంక్, స్లడ్జ్ థికెనర్, డైజెస్టర్ మరియు అవుట్‌లెట్ ఫిల్ట్రేట్ సమ్ప్‌తో సహా దాని శుద్ధి ప్రక్రియ గురించి వారు తెలుసుకోవడం జరిగినది. ప్రస్తుతం పూణేలో ఎస్టిపి స్టెప్స్ 9 11 నడుస్తోంది, నిర్మాణం కొనసాగుతోంది. నాయుడు ఎస్టీపి పూణేలో అతిపెద్దది..

# 44వ డివిజన్లో రైతు బజార్ ను పరిశీలించిన మున్సిపల్ అధికారులు



*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 6 ప్రభాత వార్త*

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 44 డివిజన్లో అన్ని సౌకర్యాలతో రెడీ అవుతున్న రైతు బజార్ ను గురువారం ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించడం జరిగినది. ఈ రైతు బజార్ పాత బస్టాండ్ దగ్గరలో ఉండటం వల్ల ఇక్కడికి ఎక్కువగా ఖమ్మం చుట్టుపక్కల కూరగాయలు ఆకుకూరలు పండించే రైతులు రైతులు రావడానికి అవకాశం ఉందని, ఎక్కువమంది ఖమ్మం చుట్టుపక్కల గ్రామాలకు ఊర్లకి వెళ్లేవారు కూరగాయలు కొనుక్కోడానికి సౌకర్యమంతమైన ప్రదేశం అందరికీ అనువుగా ఉండే ప్రదేశం భావిస్తున్నారు. ఈ రైతు బజార్ నిర్మాణ పనులు పనులు తుదిదశకి చేరుకున్నాయి ఈ రైతు బజార్లో కూరగాయలు ఆకుకూరలు విక్రయించేందుకు రైతులకు ఆసక్తి ఎక్కువగా చూపిస్తూ ఉంటారు ఎందుకనగా ఇక్కడ హాస్పిటల్స్ మరియు కాలేజెస్ మరియు బస్టాండ్ దగ్గరగా ఉన్నందున ఇక్కడ కొనేవారు ఎక్కువగా ఉంటారు ఎక్కువగా వస్తారుఈ రైతు బజార్ కూరగాయల అమ్మకానికి వచ్చిన వారు మరియు కొంటానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఆడవారి కోసం మగవారి కోసంసపరేట్గాటాయిలెట్స్ ,డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేయడం అయినది. వర్షం వచ్చినప్పుడు మార్కెట్ ప్రదేశం అంతా నీరు ఆక్కుండా ఎక్కడ బురద కాకుండా సిమెంటుతో ఫ్లోరింగ్ చేయడం జరిగినది. రాత్రి సమయంలో మార్కెట్లోకి ఏ జంతువులు ఏమీ రాకుండా చుట్టూ ప్రహరీ మరియు గేట్ ఏర్పాటు చేయడం జరిగినది మార్కెట్లోనే ఆఫీసర్ రూమ్ ని కూడా ఏర్పాటు చేయడం జరిగినది.

# ఒలంపియాడ్ టాలెంట్ ఎగ్జామ్ లో ప్రతిభ చూపిన డాక్టర్ చక్రి స్కూల్ విద్యార్థి

*ఖమ్మం మార్చి 6, ప్రభాత వార్త :*



ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో ఖమ్మం ముస్తఫా నగర్ లోని డాక్టర్ చక్రి స్కూల్ విద్యార్థి తన ప్రతిభను చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి సెకండ్ లెవెల్ జీకే టాలెంట్ టెస్ట్ లో ఆ పాఠశాల విద్యార్థి సిహెచ్ నీరజ్ కుమార్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు. గురువారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ జ్ఞాన సభలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ రావు చేతుల మీదుగా మెమొంటోను బహుకరించారు. ప్రముఖ మిమిక్రీ కళాకారులు కళారత్న మల్లం రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు అశోక్ కుమార్, సత్య నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత కడవెండి వేణుగోపాల్

*ఖమ్మం మార్చి 7, ప్రభాత వార్త:*




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఏ వేడుక చేసినా కూడా ప్లాస్టిక్ వాడకుండా నివారించాలని, పర్యావరణం భవిష్యత్ తరాలకు ఎంతో శ్రేయస్కరం అని పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక వేత డాక్టర్ కడవెండి వేణుగోపాల్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వివాహ వేడుకలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా నివారించడంతో ప్రముఖులతో ప్రశంసలు అందుకోవటం జరిగిందని, పళ్ళు రాష్ట్రాలను చెందిన ముఖ్యమంత్రులు ,రాష్ట్ర గవర్నర్లు, మంత్రులు పలు రాష్ట్రాలు చెందిన ప్రముఖులు పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ అంశంపై తన కుమారుడి వివాహంలో ఆచరణలో చేసి చూపించారని ప్రశంసించడం అభినందనీయమని పేర్కొన్నారు. తన కుమారుడి వివాహానికి విచ్చేసి న, శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రిలకు గవర్నర్లకు మన రాష్ట్రాల మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు, అన్నం సేవ ఫౌండేషన్ మేనేజర్ కేశవపట్నం శ్రీనివాస్ రావు పాల్గొన్నారు

# జె.యన్.టి.యు ఫలితాలలో యస్.బి.ఐ.టి. చరిత్ర

*ఖమ్మం విద్యా విభాగం మార్చి 6, ప్రభాత వార్త:*

జె.యన్.టి.యు. తృతీయ సంవత్సర ఇంజనీరింగ్ ఫలితాలలో తమ కళాశాల బి.టెక్. డాటాసైన్స్ విద్యార్థిని నూనె ప్రియంవధ సహస్వీ 9.85 యస్.జి.పి.ఏతో రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించారని, మొత్తంగా 12 మంది విద్యార్థులు 9.00 యస్.జి.పి.ఏ. పైగా సాధించటం ఎంతో గర్వకారణమని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణతో జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో తమ కళాశాలను అగ్రస్థానంలో నిలిపిందని ఆయన తెలిపారు. అనుభవం కలిగిన అధ్యాపకులు, నాణ్యమైన విద్యాబోధనతో కేవలం సి.యస్.ఈ. లోనే కాక అన్ని విభాగాలలోను సత్తాచాటామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. అటానమస్ హోదా కు తగ్గ రీతిగా ల్యాబ్స్, లైబ్రరీ ఇతర అత్యాదునిక సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించగలిగామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు అమిత్పంధాజ్, నాగమణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన రైతు కూలికి 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త

మిర్చి పంట ఏరడానికి పోయి ప్రమాదవశాత్తు మృతిచెందిన బానోతు సుఖ్యా కుటుంబానికి 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని 25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని, ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఎంజీఎంలో చికిత్స పొందుతున్న కూలీలకు తక్షణ వైద్య సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిపి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి పట్టణ పార్టీ బాధ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో....:ట్రాలి బోల్తాలో మరణించిన మృతుడి కుటుంబానికి రూ. 20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అదేవిధంగా గాయపడిన కూలీలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని సిపిఎం పార్టీ అనుబంధ సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబులు డిమాండ్ చేశారు. క్షతగాత్రులను పరిశీలించిన వారు మాట్లాడారు. వీరితో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, కోరబోయిన కుమారస్వామి, హనుమకొండ శ్రీధర్, పరికి మధుకర్, గట్ల నర్సింహారావులు ఉన్నారు.

# డిటిఎఫ్ నూతన మండల కమిటి ఎన్నిక

దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త





డిటిఎఫ్ మండల కమిటి అధ్యక్షుడిగా రావుల దేవేందర్‌ను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం డిటిఎఫ్ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా వి.శ్యామ్‌ప్రసాద్, ఉపాధ్యక్షులుగా కరుణ, కార్యదర్శులుగా డి.కిషన్, వెంకటేశ్వర్లు, కమిటి సభ్యులుగా నరేందర్, ఎస్.ఇంద్రసేనారెడ్డి, జిల్లా కౌన్సిలర్‌గా ఈ.భద్రయ్యలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక రాష్ట్ర కౌన్సిలర్ డి.మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.కనకయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రావుల దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకించాలన్నారు. పిఆర్సి నివేదికను రక్షించుకొని త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నా ఎన్నికకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లాయిగూడెం పాఠశాలలో స్వయంపాలన వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాటాలు బోధించడం ఎంతో ఆకట్టుకుంది. కాగా డిఈవోగా వేముల రామ్‌చందర్, హెచ్‌ఎంగా తాళ్లపల్లి దీక్షిత, ఉపాధ్యాయులుగా కీర్తనపాల్, విస్సిక, శ్యామల, మానస, నక్షత్రలు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడారు. పాఠశాల హెచ్‌ఎం ఆంగోతు భద్రయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, యాకయ్య, రాజు, పావని, స్వామి, విష్ణు, సునిత, అక్షయ, వనితలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామ శివారు నెంబర్‌వన్ కాలనిలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కాలనికి చెందిన బొమ్మకంటి మల్లయ్య, అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌లు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి దహన సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో జంగిలి సమ్మయ్య, మెంతుల రమేష్, కొనకటి రమేష్, ఆకులపల్లి ఉప్పలయ్య, కనుకయ్య, కుమారస్వామి, భాస్కర్, అజయ్, మల్లస్వామి, రాజు, శ్రీనివాస్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# బిఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో బిఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త తిక్క కళ్యాణ్‌కుమార్ ఇటీవలే అకాల మృతిచెందారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నాయకులు అండగా నిలిచారు. ఈ మేరకు వారి కుటుంబానికి రూ.7వేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల యూత్ కన్వీనర్ కంది కృష్ణచైతన్యరెడ్డి, గురిజాల సొసైటి వైస్ చైర్మన్ మేర్గు యాకయ్య, న్యాయవాది మోటూరి రవి, మాజీ ఎంపిటిసి పసునూటి రమేష్, నమిండ్ల సురేష్, తాళ్లపల్లి కట్టయ్య, నర్సయ్య, యాకయ్య, రాజు, కనుకయ్య తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్‌రెడ్డి

నెక్కొండ, మార్చి 6, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఎండి మదార్ కుమారుడు సాజిద్ మరణించగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పరామర్శించి మృతిపట్ల ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఏజీపీ బండి శివకుమార్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు బొమ్మరబోయిన రమేష్, రావుల మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పొలిశెట్టి భానుప్రకాష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.షబ్బీర్, ఎండి. అనవ్, ఈదునూరి ప్రభాకర్, కదరు జగన్, వనం యాకాంతం, లైశెట్టి వినయ్, బండి శ్రీను, మహ్మద్, అఫ్జల్, మహ్మద్‌పాషా, ఎండి.సలీం తదితరులు పాల్గన్నారు.

# గిర్నిబావి మహాత్మజోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త




మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాయిపూలే గురుకుల పాఠశాలలో గురువారం దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా డా.కిరణ్‌రాజ్ 100 విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.వనమాల, ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ సతీష్, సలోమి, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్‌ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు

గార్ల, మార్చి6 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టి ఎమెల్సి అభ్యర్థులు మల్కా కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడాన్ని పురస్కరించుకొని గురువారం బిజెపి మండల కమిటి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బిజెపి ఎమ్మెల్సి అభ్యర్థులు గెలుపు చిహ్నంగా బిజెపి మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రుసెంటర్‌లో బాణాసంచా పేల్సి, స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉత్తర తెలంగాణ జిల్లాల ఉపాద్యాయ సంఘాలలో భారతీయ జనతాపార్టిపై అపారమైన నమ్మకం ఉందని అందుకే విజయాన్ని అందించారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలో పార్టి ప్రత్యామ్నయంగా పయనిస్తుందని సూచించారు. గెలుపుకు శ్రమించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టి రాష్ట్రమైనార్టి మోర్చా కార్యదర్శి రావూక విమల్ కుమార్‌జైన్, తోడేటి నాగరాజు, వెంగలి బుచ్చిబాబు, అజ్మీర దేవా, రాంబాబు, గోనే సాయికృష్ణ, గణేష్, జశ్వంత్‌పాష, తదితరులున్నారు.






# గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల విజయం కార్యకర్తల విజయం

## బీజేపీ రాష్ట్ర నాయకులు

## నాయకులు చల్ల నారాయణ రెడ్డి

*కాటారం, మార్చి 6, ప్రభాతవార్త*

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ పార్టీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా బీజేపీ కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి బాణాసంచా కాల్చి, మిట్టయిలు తినిపించుకొని ఒకరి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంకీ ముఖ్య అతిథి గా బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విజయం మోడీ విజయం అని బీజేపీ పార్టీని ఆదరించి అఖండ మెజారిటీ ఇచ్చిన విద్యావంతులకు ధన్యవాదములు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలో బీజేపీ అభ్యర్థి విజయం రాబోయే ఎన్నికల లో బీజేపీ విజయంకి తొలి మెట్టు అని, ఈ ఎన్నికలలో



అధికార పార్టీ డబ్బు సంచులు పంచిన కూడా విద్యావంతులు ధర్మం వైపు నిలబడ్డారని అన్నారు. ఈ ప్రాంతం శాసనసభ్యులు ఇసుక లారీలను బందు చేస్తాను అని, ఈ ప్రాంత వనరులు ఈ ప్రాంతం వాళ్ళు ఉపయోగించుకోవాలని ఎన్నికలలో గెలిచి ఇప్పుడు ప్రజలను మర్చిపోయారని, మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉండి రూపొందించిన హామీలను అమలు చేయాలి అని అన్నారు. విజయం స్ఫూర్తితో గ్రామ గ్రామనా బీజేపీ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడి అధిక స్థానాలు సాధిస్తాం అని, రాబోయో రోజులలో ఉపాధ్యాయ, నిరుద్యోగ, యువతకి సంబందించిన సమస్యలపై ఉద్యమాలు చేస్తామని అన్నారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, గంట అంకయ్య, సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీశైలం, బొంతల రవీందర్ ముదిరాజ్ , డోలి అర్జయ్య, చీర్ల తిరుపతి, పర్తిరెడ్డి హన్మయ్య, ఆత్మకూరి స్వామి యాదవ్, , చీర్ల అశోక్ రెడ్డి, గండు మల్లారెడ్డి, బండి రమేష్, వేముల రమేష్, పెంట మధు, కట్టెకోళ్ల పర్వతాలు, బొడ్డు ఆశయ్య, మంతెన సతీష్, ముద్రకోళ్ల సుధాకర్, గంట అంకయ్య, వెనగంటి మల్లారెడ్డి, ఇంజమూరి సదానందం, జోడు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ లక్ష విరాళం

*చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త :*



మండలంలో నీ నవాబుపేట గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన బిల్లా హేమ సత్యనారాయణ రెడ్డి దంపతులు రూ 110116 ల నగదును విరాళంగా అందించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం విరాళాన్ని అందజేసినట్లు చెప్పారు. విరాళాన్ని కీర్తిశేషులు బిల్లా భాగ్యమ్మ, మల్లారెడ్డి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బిల్లా హేమ సత్య నారాయణ రెడ్డి, మనవడు బిల్లా హేమంత్ విరాళాన్ని అందజేసినట్లు చెప్పారు. విరాళంతో పాటు 50 కిలోల బియ్యాన్ని ఇచ్చినట్లుగా చైర్మన్ చెప్పారు. కసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

# కొనసాగుతున్న గోటి గోటి తలంబ్రాల కార్యక్రమం

*గణపురం మార్చి 06 ప్రభాతవార్త*



ధర్మ రావు పేట ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమం 30 రోజులు దాటింది ఉమా మహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 4 మంగళవారం నాటికి 30 రోజులు పూర్తయి ఇంకా కొనసాగుతోంది సజావుగా ఈ కార్యక్రమం ఒక యజ్ఞంలా సాగుతుందని ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మారావుపేట తో పాటు బసవరాజు పల్లి 1000 క్వాటర్స్ ములుగు జిల్లాలోని కాశీంధేవ్ పేట గ్రామం నుండి 200 మంది భక్తులతో ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం ముందుకు పోతుందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

# సహచరుడి కుమార్తె వివాహానికి హాజరైన మిత్రులు

## రూ 25 వేల ఆర్థిక సహాయం

*చిట్యాల, మార్చి 6 ప్రబాద వార్త :*

సహచరుడు కట్ల శైలజ, కీర్తిశేషులు శేషాచారి కుమార్తె ప్రవళిక వివాహం సాయి కిరణ్ తో గురువారం జరిగింది. వివాహానికి కీర్తిశేషులు శేషాచారి సహచరులు వివాహానికి హాజరై ప్రవళిక దంపతులను ఆశీర్వదించారు. అనంతరం రూ 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మోతే వేణు, సామల రమేష్, గుర్రం నరసయ్య, కొండ్ర రమేష్, సాదా సదానందం, బొచ్చు జితేందర్, భగవతా చారి, కటుకూరి మొగిలి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సొసైటీ చైర్మన్

*మల్హర్ రావు, మార్చి 6, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన న్యాయవాది ఇందరపు శివ కుమార్ తండ్రి ఇందారపు రాజయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజయ్య ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, మనో నిబ్బరంతో ఉండాలని శివ కు ధైర్యం చెప్పారు. సింగిల్ విండో డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు, తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు కేసరపు చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇందరపు చంద్రయ్య జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్, ఇందరపు ప్రభాకర్ మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం , మాజీ సర్పంచ్ అశోక్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్, సొసైటీ చైర్మన్

*మల్హర్ రావు, మార్చి 6, ప్రభాతవార్త*



మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన తొగరి శ్రీనివాస్ దివ్య వివాహ వేడుకలు గురువారం జిల్లా కేంద్రంలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో జరగగా అట్టి వివాహ వేడుకలకు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, జిల్లా యువజన నాయకులు మండల రాహుల్, అన్నన్ పల్లి మాజీ సర్పంచ్ జగన్ నాయక్, ఆడవాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు

*మహాదేవపూర్, మార్చి 6, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. రెండో రోజు తెలుగు పరీక్షకు జనరల్ విద్యార్థిని విద్యార్థులు 108 మరియు ఒకేషనల్ 34 విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. కాగా 3 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్ష జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా డీఈసీ కన్వీనర్ భూక్య వెంకన్న కళాశాలను తనిఖీ చేశారు. కాగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ చంద్ర పలకల ప్రసాద్, డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన గురువారం యాసంగి (రబీ) 2024 25 కాలానికి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, డిఎం పౌర సరఫరాల సంస్థ, డిఆర్డిఓ, సహకార, మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతలు పాల్గొన్నారు. సమావేశంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పంట కోత, గున్నీలు, పరికరాల లభ్యత టార్పాలిన్లు, కేలిబర్స్, పాడి క్లీనర్లు సిద్ధం చేయాలని సూచించారు. రవాణా సౌకర్యాలు వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అధికారులు సమన్వయంతో పని చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో పరికరాల లభ్యత, రవాణా సదుపాయాల ఏర్పాటు, అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర అందించే విధానాలు, పంట కోత అనంతరం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసే చర్యలపై సన్నద్ధం గా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, డిఎం రాములు, డిఆర్డిఓ నరేష్, డిసీఓ వాలియా నాయక్, తూనికలు కొలతల అధికారి శ్రీలత వ్యవసాయ, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంపై సందిగ్ధ... కులగణనపై సందేహాలు !

## రిజర్వేషన్ ల ఖరారేప్పుడో ?

### ఎన్నికలు నిర్వహించేడెప్పుడో ఆయా పార్టీలో అంతర్గత విభేదాలు

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల సెగ్మెంట్ లో స్థానిక ఎన్నికల విషయమై ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. కుల గణన పై సందేహాలతో స్థానిక ఎన్నికల విషయంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. కుల గణన సర్వే సంపూర్ణంగా ముగిసిన అనంతరమే రిజర్వేషన్ ఖరారు నిర్ధారణ అవుతోందని రాజకీయ అనుభవజ్ఞులు చెబుతున్నారు. అలాగే స్థానికం, ప్రాదేశిక ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించే యోచనలో ఈసి ఉన్నట్లు తెలుస్తోంది. ఏడాదిగా ఎలాంటి సమస్యల పరిష్కారం లేకుండా పల్లెలు తల్లడిల్లుతున్నాయి. ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు గ్రామ సమస్యల పరిష్కారానికి సతమతమవుతున్నారు. ఇదిలా ఉంటే ఆయా పార్టీలో అంతర్గత విభేదాలు మిన్నట్టుకుంటున్నాయి. ఈ విషయమై మీనాక్షి నటరాజన్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అధికార పార్టీలో అన్ని నియోజకవర్గాలలో గ్రూపులు ఉన్నట్లుగా పరకాల సెగ్మెంట్ లో వర్గాలు ఏర్పడినాయి. స్థానిక,ప్రాదేశిక ఎన్నికలలో తమ వారికే ప్రాధాన్యత ఇవ్వాలనే ముసలం కొనసాగుతోంది. సర్పంచ్ పదవులు, వార్డు సభ్యుల పదవుల కోసం ఎదురుచూస్తున్న నాయకులు అధిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందోనని తల్లడిల్లుతున్నారు. ప్రాదేశిక ఎన్నికలలో అత్యధిక స్థానాలు సాధించాలని తపన పడుతున్న పార్టీ సైతం సన్నద్ధం అవుతున్నాయి. అయితే రిజర్వేషన్ ల తీరు పైనే అభ్యర్థులు ఖరారు కానుందన్న సమాచారం వారిని ఖంగు తినిపిస్తోంది. అలాగే పురపాలక ఎన్నికలలో కూడా రిజర్వేషన్ ల ప్రభావం పడనుంది. పాత కాపులను తరిమి వేయాలని ఓటర్లు తలుస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ స్థానిక సమరం అత్యంత రసవత్తరంగా సాగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఏ పార్టీకైనా పల్లె సీమలే ప్రధాన పార్టీలకు పట్టుకొమ్మలు అని జనం అంటున్నారు.

## శ్రీపాల్ రెడ్డి ని అభినందించిన మాజీ వైస్ ఎంపీపీ

*పరకాల మార్చి 6 (ప్రభాత వార్త )*

నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డి గెలుపొందడం హర్షనీయమని పరకాల మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గా గెలుపొందిన శ్రీ పాల్ రెడ్డి ని శాలువాతో సత్కరించి బోకెను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. అనం తరం మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరి ంచడానికి కృషి చేస్తారని ఆయన అన్నారు.



# అరుణాచలగిరి ప్రదక్షణకు ప్రత్యేక రాజధాని ఏసీ బస్సు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను

*మార్చ్ 6, ప్రభాతవార్త బాలసముద్రం :*

మార్చి 12న మధ్యాహ్నము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి అరుణాచలగిరి ప్రదక్షిణకు వరంగల్1 డిపో ప్రత్యేక రాజధాని ఏ/సి బస్సు. తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త తెలియజేసింది. పౌర్ణమి సందర్భంగా మార్చి 14 న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రత్యేక రాజధాని ఏ/సి బస్సు ను నడపాలని టి జి ఎస్ ఆర్ టి సి వరంగల్1 డిపో నుండి ఏర్పాటు చేయడము జరిగిందని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజధాని ఏ/సి బస్సు మార్చి 12న మధ్యాహ్నము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి మార్చి 13వ తేదీ ఉదయము 06:00 గంటలకు ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకం విఘ్నేశ్వరుని దర్శనము, మరియు మధ్యానము 01:00 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అనంతరం సాయంత్రం 07.00 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది అని అన్నారు. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత 14 మార్చి 2025 మధ్యానము అరుణాచలం నుంచి బయలుదేరి 15 మార్చి 2025 ఉదయము శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నదికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం హన్మకొండ కు చేరుకుంటుంది అని అన్నారు. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీ.జి.ఎస్.ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.6000 గా పిల్లలకు రూ.4500 గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు టోలు టాక్సులు మరియు బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుంది అని అన్నారు. పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణ కు భక్తుల రద్దీ దృష్ట్యా హన్మకొండ బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక రాజధాని ఏ/సి బస్సు ను టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్1 డిపో ఏర్పాటు చేసింది అని, ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి అని అన్నారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని హనుమకొండ బస్టాండ్ తో పాటు సమీప టీ.జి.ఎస్.ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం 9959226047, 7382855793, 9494107944, ఫోన్ నంబర్లను సంప్రదించగలరు అని టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ భాను ఒక ప్రకటనలో తెలిపారు.






## మార్గాలు మార్చుతూ...

### గమ్యానికి రేషన్ బియ్యం బియ్యం మాఫియా డాన్ ల మాయాజాలం

*( పరకాల ప్రభాత వార్త )*

రేషన్ బియ్యం మాఫియా డాన్ ల సేకరణ రవాణా మార్చుకున్నారు. పరకాల ప్రాంత గ్రామాలలో రేషన్ బియ్యం సేకరించడానికి మహిళలను, నిరుపేద నిరుద్యోగ యువకుల ద్వారా రేషన్ బియ్యం ఖరీదు చేసేవారు. ప్రస్తుతం ఆ విధానానికి చరమగీతం పాడి రేషన్ బియ్యం వద్దనుకునే వారికి రేషన్ డీలర్లే నేరుగా కిలోకు రూ. 8 చెల్లించి ఆ విషయాన్ని తమ వద్దనే ఉంచుకుంటున్నారు. తదనంతరం ఆ బియ్యాన్ని వేరే సంచుల్లో నింపి మాఫియా సభ్యులకు అందిస్తున్నారని సమాచారం. పరకాల ప్రాంత గ్రామాలలో సేకరించిన బియ్యాన్ని నేరుగా భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి లో రహస్యమైన చోట డంప్ చేయడం జరుగుతోందని పలువురు చెబుతున్నారు. అన్ని ప్రాంతాల నుంచి చేరిన రేషన్ బియ్యాన్ని పాత మార్గాలలో గాకుండా రూట్లు మార్చి కాళేశ్వరం ప్రాంతంలో ఉన్న చోటికి చేరవేస్తున్నట్లు బహిరంగ ప్రచారం. ఇదంతా అధికారుల కనుల్లోనే నడుస్తున్న వ్యవహారమని పలువురు చర్చించుకుంటున్నా సదరు కాళేశ్వరం లోని డాన్ మొగుళ్ళపల్లి భూపాలపల్లి ప్రాంతాల నుంచి వాహనాల బాధ్యత ఆ డాన్ దేనట. అక్కడికి చేరుకున్న బియ్యాన్ని ఆ డాన్ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో విక్రయిస్తుంటాడని సమాచారం. నిరుపేద అయిన బియ్యం మాఫియా డాన్ ప్రస్తుతం కోట్లకు చేరుకున్నట్లు చర్చించుకుంటున్నారు. ఇంత తంతూ కొనసాగుతున్నా అధికారులు మిన్న కుండీ పోవడం వెనక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతే అక్రమ బియ్యం రవాణాను అరికట్టకపోవడం వారి నిజాయితీని సాక్షాత్కరిస్తోంది.

## ఈనెల 31 వరకు మైనారిటీగురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

*జనగామ టౌన్, మార్చ్ 6 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 202526 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాలల్లో 5 నుండి 8వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు మార్చి, 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ తెలిపారు.అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఫోన్ నెంబర్ 9346677568, 9441903130, 9912230123 లకు గాని దగ్గర్లోని మైనారిటీ ల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ను కానీ సంప్రదించాలన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండలో రెండు రోజుల అంతర్జాతీయ ఆంగ్ల సదస్సు ప్రారంభం ..

### ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారెడ్డి

*ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) మార్చ్ 6 :*

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల హనుమకొండ లో ఆంగ్ల విభాగం తరఫున రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. కళాశాల ఆంగ్ల విభాగం నిర్వహిస్తున్నటువంటి అంతర్జాతీయ సదస్సులో ఇంగ్లీష్ అధ్యయనం,విజ్ఞానం సాంకేతికత, వ్యాపారం, మీడియా, సమాజ శాస్త్రాల వంటి రంగాలతో ఆంగ్లం ఎలా కలిసిపోతుంది అలాగే ఆంగ్లభాష మరియు సాహిత్యం సామాజిక మార్పుకు ఎలా దోహదపడుతుందని అంశంపై అంతర్జాతీయ స్థాయి నిపుణులు ఆంగ్లభాష వేత్తలు విద్యావేత్తలు ప్రారంభ సమావేశం రోజు చర్చలు జరిపారు. డిజిటల్ పరిణామాలు, గ్లోబలైజేషన్ ప్రభావం, సాంస్కృతిక మార్పులు ఇతర సబ్జెక్టులో బోధనా పద్ధతులలో నూతన ఒరవడులు వాటి అంశాలపై ఆంగ్లం చూపే ప్రభావాన్ని ఆంగ్లభాష వేత్తలు, పరిశోధకులు, ఆచార్యులు, ఈ సమావేశంలో దృష్టి కేంద్రీకరించారు. భారతదేశ మరియు విదేశాల నుండి విద్యావేత్తలు మరియు పరిశోధకులు తమ మౌలిక పరిశోధన పత్రాలను మధ్యాహ్నం పూట సమర్పించారు. దీనికి ప్రతిస్పందనగా ఇప్పటికే 147 ఆంగ్ల పరిశోధన పత్రాలు లాంగ్వేజ్ అండ్ ఇంటర్నేషనల్ ఫియర్ రివ్యూడ్ ఓపెన్ ఆక్సిస్ జర్నల్లో ప్రచురించబడ్డాయి. ఈ జర్నల్ అధిపతి డాక్టర్ ప్రశాంత్ మోతే ప్రారంభోత్సవ సమావేశంలో వ్యక్తిగతంగా పాల్గొని ఆ జర్నల్ ను విడుదల చేశారు. గుర్తింపు కలిగినటువంటి ఈ జర్నల్లో ఈ అంతర్జాతీయ సదస్సులో సమర్పించే నూట నలభై ఏడు పరిశోధన పత్రాలు ప్రచురించబడ్డాయి. ప్రత్యేక సంచికగా ఈ పరిశోధన పత్రాల సంపుటిని కీలక ఉపన్యాసం చేసిన కెన్యా దేశపు ప్రొ. జి. కుప్పరం చేతులమీదుగా అలాగే ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ నుంచి ప్లీనరీ స్పీకర్గా విచ్చేసిన ప్రొ. ఎం.ఈ వేదశరన్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారెడ్డి గారి చేతుల మీదుగా అలాగే లాంగ్వేజ్ జర్నల్ ప్రధాన సంపాదకుడు ప్రశాంత మోతే చేతుల మీదుగా అలాగే కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి డాక్టర్ కల్లూరు సోమిరెడ్డి గారి చేతుల మీదుగా ఈరోజు విడుదల చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రాజారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుతున్న ఈ రెండు రోజుల ఆంగ్ల అంతర్జాతీయ సదస్సుకి ఆంగ్ల విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈ.రామ్ భాస్కర్ రాజు కన్వీనర్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. ఈ సదస్సు గురించి ఆయన మాట్లాడుతూ భాష మరియు మాధ్యమాలు మరియు వాటి సమన్వయం అలాగే సాహిత్యం పై గ్లోబలైజేషన్ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ప్రతిబింబిస్తూ సామాజిక మార్పు కోసం భాష యొక్క ఉపయోగం, ఆంగ్ల విషయ బోధన పద్ధతులలో నూతన పోకడలు, అలాగే సృజనాత్మక రచన మరియు సాహిత్య కార్యకలాపాలు, సాహిత్య సృష్టిలో కొత్త ప్రయోగాలు డిజిటల్ మరియు ఇంటరాక్టివ్ రచనల గురించి పరిశోధన పత్రాలు వివిధ పరిశోధకులు మరియు అధ్యాపకులు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి నేడు వంద మందికి పైగా ఆఫ్లైన్లో హాజరై తమ పరిశోధన పత్రాలను ప్రారంభోత్సవ కార్యక్రమం తర్వాత టెక్నికల్ సెషన్స్ లో అందజేశారు తమదైన సత్తా చాటుకున్న ఎంతోమంది ఆచార్యులు, అధ్యాపకులు ఉపన్యాసకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేశారు. ఇదిలా ఉండగా ఈ రెండు రోజుల సదస్సుకి ఆర్థిక సహకారం అందించి నకౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి గారు ఆర్థిక సహాయం అందజేసినటువంటి స్పాన్సర్స్ గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగానికి చెందిన అధ్యాపకులు డాక్టర్ టీ.ఎస్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సత్యనారాయణ ఇంజపురి, డాక్టర్ పాలకుర్తి దినకర్, రమేష్ చంద్ర,డాక్టర్ శ్రీకాంత్, పీ జయకర్ రావు, డాక్టర్ జి రాజేష్ మరియు డాక్టర్ భూక్య శ్రీనివాస్ తమదైన పాత్ర పోషించారు ఈ సదస్సు యొక్క ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు కన్వీనర్ డాక్టర్ రాజు మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రాజారెడ్డి గారిని సభికులు అభినందనలతో ముంచేత్తారు. రెండు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సులో విద్యా విషయక ఆంగ్ల బోధన మరియు ఆంగ్లభాష ప్రభావం ఇతర సబ్జెక్టులపై ఏరకంగా ఉంది అనేటువంటి విషయాలపై రెండవ రోజు విస్తృత చర్చలు జరగనున్నాయి. కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ మాదార రవికుమార్ మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సదస్సు కావాల్సిన అన్ని ఏర్పాట్లను కళాశాల అధ్యాపకులు మరియు కళాశాల పరిపాలన విభాగం సమర్థవంతంగా ఏర్పాటు చేసిందని తెలుపుతూ, ఈ కార్యక్రమం దిగ్విజయం కావడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.





# ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మొక్కజొన్న రైతుల పాదయాత్ర

నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్..
బహుళజాతి విదేశీ జన్యుమార్పిడి విత్తన కంపెనీలను నిషేదించాలి..
పక్ష వాతం వచ్చిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలి..
విత్తన కంపెనీల యాజమాన్యం రైతులతో సమావేశం పెట్టాలనీ
పూనెం.సాయి డిమాండ్..





**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,** బహుళ జాతి విదేశీ మొక్కజొన్న వ్యవసాయం చేసిన రైతులు దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. గత పదిహేను రోజులుగా మొక్కజొన్న రైతులు ఆందోళన చేస్తూ ఉంటే కంపెనీ ఆర్గనైజర్లు, ప్రభుత్వం స్పందించక పోవడంతో రైతులు గురువారం యోగితనగర్ నుండి పాదయాత్ర గా బయలుదేరి వెంకటాపురం చేరుకున్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ పాద యాత్ర ప్రధాన రహదారి మీదుగా సాగింది. వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ కి వలు డిమాండ్స్ కూడిన వినతి పత్రం అందించారు. సింజెంట,హై టెక్, మాన్సెంట,సీపీ వంటి విత్తన కంపెనీలను అడ్డుపెట్టుకొని రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆరోపించారు.అధికార ప్రతిపక్ష పార్టీలను అడ్డుపెట్టుకొని బాండ్ వ్యవసాయం పేరుతో దారుణంగా మోసం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. కంపెనీ ఇచ్చిన ధర రైతులకు గిట్టుబాటు కావడం లేదన్నారు.ఎకరానికి లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు పెట్టుబడి అయిందని రైతులు డిప్యూటీ తహసీల్దార్ ముందు వాపోయారు.ఎకరానికి లక్షా యాభై వేల రూపాయలు నష్టపరిహారం,టన్నుకు అరవై వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పంటలో పనిచేసిన కూలీలు, రైతులు పక్షవాతం వచ్చి మంచం పట్టినారని వాళ్లకు కూడా నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.కొంతమంది తెలియక మొక్కజొన్న కంకులు తింటే ఒళ్ళు నొప్పులు, వాపులు రావడం జరుగుతోందని, చొప్పటిని ఏడుమూడలు చిరుతపల్లి లో చనిపోయినట్టు తెలిపారు. ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారని అన్నారు. ఈ పాదయాత్రకు గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొర్స నర్సింహా మూర్తి రైతుల పక్షాన పోరాటం చేయడం అభినందనీయం అన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.రైతులకు న్యాయం చేయాలన్నారు.నాయకులు,జిఎస్పీ జిల్లా కార్యనిర్వాహన అధ్యక్షులు పూనెం ప్రతాప్,కుంజ మహేష్, మొడెం నాగరాజు, కంతి వెంకట్, అధిక సంఖ్యలో వాజేడు వెంకటాపురం మండలాల రైతులు పాల్గొన్నారు..

# ముస్తాబైన కళాశాల భవనం

భాలికల చదువులు,విశ్రాంతికి దోహదపడును,
పదేండ్లకాలంగా అవస్థలు పడిన బాలికలు,
మంత్రిచొరవతో మంజూరైన భవనం,
తాడ్వాయి మండలంలో అనేక అభివృద్ధిపనులు.

**తాడ్వాయి ప్రభాతవార్త (06మార్చి)** మండలకేంద్రంలోని ఐ సి డి ఎస్ ఆఫీసు పక్కనే కొత్తభవనం నిర్మించారు. ప్రారంభానికి సిద్దంగా ఉంది. తాడ్వాయిలోని కళాశాల విద్యార్థులకు భవనంలేక ఎంతోకాలంగా అవస్థలు పడుతున్నారు. ఒకేభవనంలో హాస్టల్ నిర్వహన, అదే భవనంలో కళాశాలను నిర్వహించేది. పలుదపాలుగా ఐటిడీఏ పీ ఓ దృష్టికి తీసుకెల్లారు. ఫలితం లేకుండా పోయింది. మంత్రి సీతక్కదృష్టికి తాడ్వాయి కాంగ్రేసు నాయకులు సమస్యను తెలిపారు. స్పందించిన మంత్రి ఐటిడీ ఏ ద్వార పనులు చేట్టేందుకు ఆదేశాలు జారిచేశారు. రెండెండ్ల కిందట పనులన్ని పూర్తయి నాయి. కొద్దిపాటిపనులు ఆలస్యం అయ్యయి. అధికారులు పట్టించుకోక నిదులు విడుదల చేయలేదు. ఇప్పుడు పనులన్నీ పూర్తయి ప్రారంభానికి ముస్తా బయి ఉంది. ఈనెలలో ప్రారంభం చేస్తారని అంటున్నారు అధికారులు. ఈభవనం ప్రారంభం అయితె దీనిని మంజూరి చేయించిన మంత్రికి రుణపడి ఉంటాము, భవననిర్మించిన కాంట్రాక్టర్ ఎంతకష్టపడి ఉంటారో అని ప్రజలు, విద్యార్థులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఇంటర్ మొదటి,రేండో సంవత్సరం బాలికలు నానా ఇబ్బందులు పడ్డారు. కళాశాలకు ఒకటి ల్యాబ్ మంజూరిచేస్తె సమస్యలు



పరిష్కారం అయినట్లే అని బాలికలు అంటు న్నారు. కాంట్రాక్టర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.మండలం పరిదిలోని పద్దెనిమిది గ్రామపంచాయతీలకు చెందిన. గ్రామాల నుంచి ఆదివాసి బాలికలు ఈకళాశాలలో ఎంతోమంది బాలికలు చదువుతు ప్రయోజికులు అవుతున్నారు. ఇంకాకొత్తూగూడెం, నర్సంపేట, మరికొన్ని మండలాల లకు చెందిన విద్యార్థులు చదవడం ఎంతోగర్వంగ ఉందంటున్నారు.

# కరాటే పోటీల్లో కాటాపురం విద్యార్థుల ప్రతిభ

మేడారంలో రాష్ట్ర క్రీడల నిర్వహన
సూర్య అకాడమి ద్వార ప్రతీ విద్యార్థి ఎదుగుదల,
మాస్టర్ నాలిస్వామి విద్యా ర్థులకు శిక్షన..



**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి06)** మండలంలోని కాటాపురం హైస్కూల్ విద్యార్థులు కరాటే పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభచూపి మెడల్స్ గెలిచారు. అధికారుల ప్రశంసలు అందాయి. తామువిద్యలోనే కాకుండా శరీరం ఎదుగు దలకు దోహదపడె కరాటేలో పథకాలు సాదిస్తున్నామని ధీమావ్యక్తం చేస్తున్నారు. ఈహైస్కూల్ పిల్లలు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణిస్తున్నారు. అదేవిదంగా సూర్య అకాడమి సూటోకాన్ కరాటె శిక్షణతో రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిచారు నాలిస్వామి మాస్టర్ గా ఈహైస్కూల్ కరాటేలో పేరు,కీర్తులు పొందుతున్నారు.కాటాపునం హైస్కూల్ విద్యార్థులు ఎందులోను తీసిపోనివిదంగా ఎదుగుతున్నారు. మండలంలో మూడు హైస్కూల్స్ కరాటేపోటీలలో ముందంజలో ఉన్నాయి. మేడారం, కస్తూర్బా, కాటాపురం ఈ హైస్కూల్ లు పథకాలు సాదించడం ఎంతోగర్వంగా ఉందంటున్నారు. ప్రదానోపాధ్యాయులు బాణాల సుధాకర్, పీ ఈ టి ప్రొత్సాహం, కృషి,పట్టుదల,శిక్షణ తోడయితేనే అన్నింటిలో విజయం సాధ్యమవుతుంది.కాటాపురం హైస్కూల్ కు పెట్టనిది పేరుగా చరిత్రపుటల్లో నిలబడె విధంగా ఉంటుంది. విద్యార్థుల తెలివితేటలు, ప్రతిభ పోటీలు రానిస్తున్నాయి.వారంరోజుల కిందట మేడారంలోని క ళ్యాణమండపంలో జరిగిన కరాటేపోటీల్లో కాటాపురం విద్యార్థులు పథకాలు రసాదించారు.

# ములుగు వార్త

## ఇన్స్పైర్ అవార్డుకు బాలాజీ విద్యార్థిని 9వ తరగతి తీర్థాల మధునిత ఎంపిక

**ములుగు, మార్చి 6, ప్రభాతవార్త :**



అభినందించిన బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అంశం: ఆటోమేటిక్ స్పీడ్ కంట్రోల్ ఆఫ్ వెహికల్ యూజింగ్ ఆర్ ఎఫ్ జి ఎస్ ఎం ఇన్స్పైర్ అవార్డు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో ఇన్స్పైర్ అవార్డు స్కీం 2024 25 సంవత్సరం గాను బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని తీర్థాల మధునిత డాటర్ ఆఫ్ రామన్న ఆటోమేటిక్ స్పీడ్ కంట్రోల్ ఆఫ్ వెహికల్ యూజింగ్ ఆర్ ఎఫ్ జి ఎస్ ఎం ఐడియా ఎంపికైంది ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అంద్రు రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానో పాధ్యాయులు కొలగాని రజనీకాంత్ విద్యార్థిని మధునితను , గైడ్ టీచర్ పద్మం సుకృత మేడం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువత రక్తదానం లో ముందు ఉండాలి తోటకూరి శ్రీకాంత్ గౌడ్

**ములుగు, మార్చి 6, ప్రభాతవార్త :**



జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాల ఉన్ని జతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బ్లడ్ సెంటర్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయా లని ఆయన అన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు మేము సైతం కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్ సెల్ వంటి సమస్యలు ఉన్నాయని, వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు కూడా పాల్గొనాలని అన్నారు. , ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు.

# ములుగు జిల్లాలో మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మహిళల సాధికారతే లక్ష్యయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది...**

**మహిళా సంక్షేమమే లక్ష్యయంగా రైల్వే స్టేషన్ లలోమహిళా సంఘాల స్టాల్స్..**

**మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు కల్పిస్తూ ప్రతి మహిళను కోటేశ్వరులను చేయడమే లక్ష్యం.....**

**ఇందిరా మహిళా శక్తి ద్వారా క్యాంటీన్లు పెట్టుకునేల కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం**

**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంగోత్ సుగుణ, ప్రధాన కార్యదర్శి పింగిలి జ్యోతి.**



*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

గోవిందరావుపేట మండల కేంద్రంలో గురువారం ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి ఆధ్వర్యంలో మహిళా ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పింగిళి జ్యోతి రెడ్డి విచ్చేసి ములుగు జిల్లాలో మహిళా మెంబర్షిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళా నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా సుగుణ, జ్యోతి రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళల అభివృద్ధియే లక్ష్యయంగా ముందుకు సాగుతుందని అన్నారు. తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మహిళా సాధికారతే లక్ష్యయంగా, ప్రతి మహిళను కోటేశ్వరులను చేయడమే లక్ష్యయంగా సాగుతున్నారని అన్నారు. అలాగే మహిళా సంఘాలకు నూతన ఒరవడిని సృష్టిస్తూ ఆర్టీసీ బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు అందజేయనున్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళకు ఇప్పటికే క్యాంటీన్లు పెట్టుకోవటానికి ఆర్థిక సహాయం అందించి క్యాంటీన్లు ప్రారంభించారు అని, అలాగే మహిళా సంక్షేమమే లక్ష్యయంగా ప్రతి రైల్వే స్టేషన్లో మహిళా సంఘాల టీ స్టాల్స్ ఏర్పాటు చేయడం, రాష్ట్రంలో ఉన్న 50 రైల్వే స్టేషన్లలో 50 స్టాల్స్ ఏర్పాటు చేయడం, వాటి నిర్వహణ బాధ్యత కూడా మహిళా సంఘాలకు ఇస్తున్నారని అన్నారు. అందుకే ప్రతి ఒక మహిళా నాయకురాలు ప్రతి మండలంలో వెయ్యి సభ్యులకు తగ్గకుండా మహిళా మెంబర్షిప్ చేయాలని, పని చేస్తేనే పదవులు వస్తాయని, ప్రతి ఒక్కరూ కూడా మహిళా మెంబర్షిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాకు ప్రథమ స్థానాన్ని అందించాలని కోరుకుంటున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మహిళా కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, కర్ల అరుణ, పేడిక లక్ష్మి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి, వసంత తదితర మహిళా నాయకురాల్లు అందరూ పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త



## అత్యవసర ప్రాంతాల్లో నిరంతరం విద్యుత్..డి ఈ. పులుసు నాగేశ్వరరావు.

*ఏటూరునాగారం రూరల్, మార్చి 06, ప్రభాతవార్త :*





ఏజెన్సీ లోని మండలాల్లో ప్రజలకు అత్యవసరంగా అందించే కార్యా లయాలకు, ప్రాంతాలకు నిరంతరం విద్యుత్ ఈ వేసవి కాలంలో అందించడానికి విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందని విద్యుత్శాఖ డీఈ పులుసం నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం మండలం లోని ప్రభుత్వ ఆస్పత్రి, మిషన్ భగీరథ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ వేసవికాలంలో సామాజిక ఆస్పత్రికి నిరంతరం విద్యుత్ ఇవ్వడం వల్ల రోగులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, అలాగే మిషన్ భగీరథ ప్లాంట్స్, పరీక్షా కేంద్రాలకు నిరంతరం విద్యుత్ సరఫరా ఇవ్వడానికి నూతనంగా ఆరు ట్రాన్స్ పార్మర్లను అమర్చినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల ఆయా సంస్థలకు విద్యుత్ అంతరాయం ఉండబోదు అన్నారు. అంతేకాకుండా వేసవిలో ప్రజలు కరెంటును ఆదా చేయా లన్నారు. అవసరం లేని సమయంలో కరెంటు వాడకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ సుధాకర్, ఏఈ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలు పంపిణీ కార్యక్రమం



*చిట్యాల, మార్చి 6, ప్రభాతవార్త*

పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులను స్థానిక ఎస్ బి ఐ బ్యాంకులో ఎంపిక చేసిన పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, రుణాలను పంపిణీ చేశారు. మొత్తం 26 మంది లబ్దిదారులకు 22 లక్షలు రుణం మంజురుకు సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, తిరిగి రుణాలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శీతీ। చీఫ్ మేనేజర్ వంశీ, జిల్లా పశుసంవర్ధక పశువైద్య అధికారి డా జి.వి.రమేష్ , డా. సయ్యద్ ముస్తాక్ ఖాద్రి, బ్యాంక్ మేనేజర్ వరప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, చిట్యాల, ఉరుమడ్ల పశువైద్య అధికారులు డా. వి. అభినవ్, డా.అమరేందర్, మదర్ డైరీ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ చెన్నారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఐసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

*నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 6*




2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ మరియు ఎంసీఏలో ప్రవేశాల కొరకు నిర్వహించే ఐసెట్ 2025 నిర్వహణ బాధ్యతను తెలంగాణ ఉన్నత విద్య మండలి, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్లగొండకు ఇవ్వడం విధితమే. ఐసెట్ 2025 కు చైర్మన్ గా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ గా రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ లో ఐసెట్ 2025 నోటిఫికేషన్ ను సెట్ చైర్మన్ మరియు కన్వీనర్ ఇతర విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో విడుదల చేశారు. జూన్ 8 మరియు 9 తారీకుల్లో నాలుగు విడతలుగా, తెలంగాణ వ్యాప్తంగా 16 ఆన్లైన్ పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 10 నుండి మే 3వ తారీకు వరకు సమర్పించ వచ్చున్నారు. 50 రూపాయల అపరాధ రుసుముతో మే 17 వరకు 500 రూపాయల అపరాధ రుసుముతో మే 26 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు దివ్యాంగులు 550 రూపాయలు, సాధారణ అభ్యర్థులు 750 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల్లో పొరపాట్ల సవరణకు మే 16 నుండి మే 20 వరకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. నాలుగు విడతలుగా జరగనున్న పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 వరకు, తిరిగి మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ విడత పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్ష యొక్క ప్రాథమిక కీ జూన్ 21న విడుదల చేయ నున్నారు, ప్రాథమిక కీ పై అభ్యంతరాలు తెలుపుటకు జూన్ 22 నుండి జూన్ 26 వరకు అభ్యర్థులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. జూలై 7న తుది కీ మరియు పరీక్ష ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఆచార్య అల్వాల రవి తెలిపారు. పరీక్షలో సాధారణ అభ్యర్థులకు 25 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీస ఉత్తీర్ణత శాతం ఏమీ లేనట్లు, ఉన్నత విద్య మండలి తీర్మానించినట్లు తెలిపారు. అభ్యర్థులు అర్హతలు, సిలబస్, మోడల్ పేపర్ మరియు ఆన్లైన్ దరఖాస్తు లు వంటి పూర్తి వివరాలకు హెచ్టిటిపిఎస్:// ఐసిఈటి. టిఎస్సిహెచ్ఈ .ఎసి.ఐఎన్ వెబ్ సైట్ ను సందర్శించాలని తెలిపారు. ఐసెట్ 2025, నోటిఫికేషన్ విడుదల సందర్భంగా చైర్మన్ మరియు ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన పీ సెట్ మరియు ఎడ్ సెట్ మాదిరిగానే ఐసెట్ 2025 సైతం చక్కని అవకాశం గా భావించి సమర్థతను చాటి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి, డైరెక్టర్, డా రమేష్, డీన్. ఆచార్య బి. సరిత, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, సిఓఈ. డా. ఉపేందర్ రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ప్రిన్సిపాల్ డా కె శ్రీదేవి, అరుణప్రియ, సుధారాణి, డా సబీనా హెరాల్డ్, ఆచార్య అన్నపూర్ణ, డా జక్కా సురేష్ రెడ్డి, డా హరీష్ కుమార్, డా సంధ్యారాణి, డా ఎస్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై అధికారుల అవగాహన సదస్సు

*మర్రిగూడ,6మార్చి,ప్రభాతవార్త :*




తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల నియంత్ర ణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ పి. భిక్షపతిరావు మాట్లాడారు. యువత తమ జీవితాన్ని మంచిమార్గంలో మలుచుకోవడానికి భవిష్యత్తు కార్యా చరణ రూపుదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ చెడు వ్యస నాలను దరిచేర నీయకుండా కృషి చేయాలన్నారు. సమాజంలో గంజాయి, మత్తు మందు లాంటి వ్యసనాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ నడుం భిగించి సహ కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎల్.సామ్యా నాయక్, మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బిట్టు శ్రీనివాస్, హెచ్ఎం కళా శ్రీనివాస్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్త" ఎఫెక్ట్ "వార్త" కథనానికి స్పందించిన అధికారులు

### బోరు మోటారుకు మరమ్మతులు..

### నీటి సరఫరా పునరుద్ధర

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

కాలనీ వాసులు కొన్ని రోజులుగా నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే "వార్త" కథనానికి అధికారులు స్పందించారు. మోటారు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. మండల



కేంద్రంలోని బీసీ కాలనీలో నీళ్లు లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి సమస్యను బుధవారం "వార్త" పత్రికలో ఖిబోరుఖిమంటున్నాయ్ అనే కథనంతో ప్రచురితం కావడంతో జిల్లా సంబంధిత అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శికి నీటిని వెంటనే సరఫరా చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి బోరు మోటర్ కు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. బిసి కాలనీలో నీటి సరఫరా పునరుద్ధరణ కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో "వార్త" పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పద్మశాలి మహాసభకు సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన పద్మశాలి నాయకులు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ ఆదివారం రోజున మధ్యాహ్నం హైదరాబాద్ నాంపల్లి లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే పద్మశాలి



మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని గురువారం పద్మశాలి సంఘాల నాయకులు వారి నివాసంలో కలిసి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి పద్మశాలి మహాసభకు తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అ ఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ శాలువాతో మర్యాదపూర్వకంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు స్వామి, తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, అఖిలభారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం, గూడూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనంతరం కూడా సేవ చేయాలి

### పదవి విరమణ చేసిన హోంగార్డ్ ను సత్కరించిన సిపి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

పదవి విరమణ అనంతరం కూడా పోలీసులు ప్రజాసేవ చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ అన్నారు.సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోం గార్డ్ మొహిన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ద వహించాలని సిపి పదవి విరమణ చేసిన హోం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## పోలీసులు ఉన్నారనే ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

పోలీసులు వున్నారు మనకు సాయం చేస్తారనే ధ్యైర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రొకార్, ఇంటర్ సెప్టార్‌కార్, హైవే పెట్రోలింగ్ విధులు పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్



గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా సిబ్బంది ఎవిధమై విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించి ఫిర్యాదు వద్దకు చేరుకోని వారి సమస్యను అడిగి తెలుసుకోని పరిస్కారించడం లేదా పోలీసు స్టేషన్ అధికారి దృష్టికి తీసుకవెళ్ళడం చేయాలని, ప్రధానంగా పెట్రొలింగ్ నిర్వహించే సిబ్బంది విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ అధికంగా చేయాలని, నేరం జరిగిన తరువాత పోలీసులు వెళ్ళేదాని కన్నా నేరం జరగకుండా చేయడం మంచిదని, ఇది దృష్టిలో పెట్టుకొని పెట్రోలింగ్ విధులు నిర్వహించాలని,అలాగే రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా పెట్రొలింగ్ చేసి చోరీలను నియంత్రించాలని, పెట్రో సిబ్బంది పెట్రోలింగ్ మాత్రమే కాకుండా ఎక్కదెనా ట్రాఫిక్ సమస్య వచ్చినప్పుడు కూడా వేంటనే స్పందించి ట్రాఫిక్ క్రమబద్దీకరించాలని. ఫిర్యాదుదారుల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రవి, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఐటీకోర్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తన పెంపుడు కుక్క చనిపోతే మంత్రి కొండా సురేఖ ఉద్వేగం

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

తన చుట్టూ ఉన్న మనుషులతోనే కాదు... మూగ జీవాలతోనూ భావోద్వేగభరిత సత్సంబంధాలు నెరిపిన మనసున్న నేత మంత్రి కొండా సురేఖ. గురువారం ఉదయం



రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ గృహంలో తన పెంపుడు కుక్క హ్యాపీ ఆకస్మికంగా మృతి చెందింది. అల్లారు ముద్దు చూసుకున్న హ్యాపీ(పెంపుడు కుక్క) ఆకస్మిక మరణంతో సురేఖ కన్నీరుమున్నీ రైంది. గుండెపోటుతో చనిపోయిన తన హ్యాపీకి తీరని బాధలోనూ ఘనంగా అంతిమ సంస్కారాలు సురేఖ నిర్వహించింది. హ్యాపీ హఠాన్మరణంతో సురేఖ కుటుంబీకులు, సిబ్బంది కన్నీటి పర్యంతం అయ్యారు.




## బాల థెరీసా జంగ్రాస్ సేవా మాతృ భూమి వికాసానికి 48 వసంతాలు...

### భాలవికాస్ ఆధ్వర్యంలో సంబరాలు...

.ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండ కేంద్రములో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్ నగరానికి చెందిన భాలవికాస్ స్వచ్ఛంద సేవా నాయకులు బి రమా మాట్లాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల తెరిసా జంగ్రాస్ చిన్న తనంలో సేవాదృక్ష్నద కలవారని వారు వరంగల్ జిల్లా వర్ధన్నపేట



మండలం రెడ్డిపాలెం లో పుట్టి పెరిగారని రైతు కుటుంబంలో ఉండి తన తల్లి దండ్రులతో ఉండి కష్టసుఖాలను తెలుసుకున్నారని శ్రీమతి బాల తెరిసా ఉన్నత చదువులకోసం అమెరికాకు వెళ్లి కెనడాలో స్థిరపడినారని అక్కడే జిగ్రాస్ అనే వారితో పరిచయం ఏర్పడి వారితో వివాహం చేసుకొని పలు సేవాకార్యక్రమాలు చేసి భారత దేశములోనే కాకుండా ఇతర దేశాల్లో పలు అవార్డులు పొందారని ఎండాకాలం వచ్చిందంటే పశువులకు గొర్లకు మేకలకు మనుషులకు నీరు అవసరమని స్వచ్ఛందంగా బాలవికాస ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో బాల తెరిసా జింగ్రాస్ సేవలు అమోఘమని ఈ సందర్భంగా వారన్నారు జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామ గ్రామాన ప్రతి ఊరిలో ఇలాంటి పండుగ వాతావరణంలో ఏర్పాటు చేసుకోవడం ఆనంద దాయకమని ఈ సందర్భంగా అన్నారు వారి సేవలు దాదాపు 7000 గ్రామాలలో విస్తరించి అందిస్న్నున్నదుకు వారికి రుణపడి ఉంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో. బి రమా ఎ శోభ జి మహేశ్వరి పి పద్మ జే రూప తదితరులు పాల్గొన్నారు.

## అర్ధ తెలంగాణలో బిజెపి హవా కాంగ్రెస్ పాలనకు మేధావుల తీర్పే నిదర్శనం:

### బిజెపి నాయకులు మాచర్ల కుమార్

భీమదేవరపల్లి మార్చి 6 ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు బిజెపి హవా కొనసాగించిందని జిల్లా బిజెపి నాయకులు మాచర్ల కుమార్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. గురువారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి కార్యకర్తల సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ లోని ఉమ్మడి నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించగా ప్రస్తుతం తెలంగాణ ఏర్పడిన తర్వాత 14 జిల్లాలుగా మారాయని, వీటిలో నాలుగు ఎంపీ స్థానాలు, 42 ఎమ్మెల్యేలు, ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందడం సులభం కాదని అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో ఉపాధ్యాయ, మేధావులు, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో బిజెపి అభ్యర్థులను గెలుపొందించడం కాంగ్రెస్ పార్టీ పాలనకు నిదర్శనమే అని అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పాలన ఫలితమే తీర్పుని ఎద్దేవా చేశారు. గ్రామస్థాయి లోని కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ఎన్నికల జరగకుండానే గ్రామ మండల స్థాయి పదవుల్లో పరకాయ ప్రవేశం చేసి మండల అధికారులు గుప్పిట్లో పెట్టుకుని అత్యుత్సాహం చూపిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు గుప్పించారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీదే హవా అని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించిన ఉపాధ్యాయ పట్టభద్రులకు శిరస్సు వంచి నమస్కారాలు చేస్తున్నానని ధన్యవాదాలు తెలిపారు



# 16న ఘనపూర్ నియోజకవర్గంలో సిఎం పర్యటన...

### సీఎం చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### సంబంధిత పనులు పూర్తి చేయాలి ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

గురువారం, ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనపూర్ (స్టేషన్) పర్యటనకు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా , అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్డీఓలు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతూ.. దాదాపు 816 కోట్ల రూపాయలతో ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి వివిధ కార్యాలయాలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అందుకు సంబంధించిన వాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు.వంద పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేయనున్నారని, ఇందుకు గాను ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.మహిళా సాధికారత దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ లకు శంకుస్థాపనకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఆయా పనులను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని వెల్లడించారు. అలాగే తగు జాగ్రత్తలతో అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, పీడీ డిఆర్డిఒ వసంత, డిఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డిపిఓ స్వరూప, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఎత్తివేత..

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:



వరంగల్‌ఖమ్మంనల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఫలితాలు వెలువడి నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఎత్తేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియామావళి కింద ఉన్న ఆంక్షలను ఎత్తివేసినట్లు వెల్లడించారు. జనవరి 29 నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే.

# పాఠశాలల ద్వారా మరింత పట్టు..

ఎడ్యుకేషన్ కేయు, మార్చ్ 6 ప్రభాతవార్త:

"కార్యశాల ల ద్వార మరింత సబ్జెక్టు లో మరింత పట్టు" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ జువాలజీ విభాగ అధిపతి ఆచార్య జి. షమిత అధ్యక్షతన, విభాగ సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల "uses of recombinant DNA technologies in health care ముగింపు సమావేశం లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, కార్యశాల లో నేర్చుకున్న విజ్ఞానం, స్పీకర్స్ నుంచి తెలుసుకున్న పరిశోధన అంశాలు విద్యార్థులు తమ తమ సబ్జెక్టు లో ముందుకు పోవటానికి మరింత దోహద పడుతుంది అన్నారు, హెల్త్ కేర్ లో భారతదేశం లో విస్తృత అవకాశాలు ఉన్నాయి అని, వ్యాక్సిన్ ల లో ప్రపంచాన్ని శాసించే స్థాయి కి భారతదేశం ఉంది అన్నారు, ఆ దిశగా తక్కువ ఖర్చు, ధర, అందరి అందుబాటు లో ఉండే వ్యాక్సిన్ లు రావాలి అన్నారు, ఈ కార్యక్రమంలో యు.జి.సి. కోఆర్డినేటర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య శేషాద్రి, విభాగ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# భూమనార్యశతకముపుస్తకావిష్కరణ...

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 6, ప్రభాతవార్త:

తెలంగాణ మాండలిక భాష లో భూమనార్య శతకము పుస్తకావిష్కరణ. ఈరోజు కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో మదగాని విజయలక్ష్మి రచించిన భూమనార్య శతకం పుస్తక ఆవిష్కరణ సభకు తెలుగు శాఖ అధ్యక్షులు డా. మామిడి లింగయ్య గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కె.యు. ఉపకులపతి



ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి గారు భూమనార్య శతకం పుస్తకం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ పుస్తకాన్ని పూర్వ ఉపకులపతి తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య అనుమాండ్ల భూమయ్య గారికి అంకితం ఇచ్చిన పుస్తక రచయిత్రి మదగాని విజయలక్ష్మి గారిని అభినందించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ మాండలికం ప్రధానంగా పల్లెటూర్లలోని వాడుక భాష, సహజమైన వ్యవహారిక భాషతో ఈ భూమనార్య శతకం భవిష్యత్తులో ఈ పుస్తకం 10వ తరగతిలోపు పాఠ్యపుస్తకంగా తీసుకోదగ్గ నాణ్యత గల పుస్తకమని వారు తెలియజేశారు. పుస్తక స్వీకర్త తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య అనుమాండ్ల భూమయ్య గారు మాట్లాడుతూ భూమనార్య మాట బుద్ధి మాట మకుటంతో శ్రీమతి మదగాని విజయలక్ష్మి రాసిన భూమనార్య శతకం ఒక విశేషమైందని , ఆధ్యాత్మిక సామాజిక చిత్రణ గలదని శతకం రాసిన విజయలక్ష్మి గారిని అభినందించడం జరిగింది. ఆత్మీయ అతిథిగా కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ ఈ పుస్తకంలో మొత్తం 108 పద్యాలలో తెలంగాణ భాష యాసలో నిక్షిప్తమై ఉన్నది. భాషా పరిశోధకులకు అమూల్యమైనదని వారు తెలియజేశారు. ప్రముఖ కవి గిరిజా మనోహర్ రావు గారు మాట్లాడుతూ నిర్జీవమై పోతున్న పల్లె పదాలను పట్టుకొని భూమనార్య శతకంలో పొందుపరిచినారని, ఎంతో విలువైన పదాలను భద్రపరచవలసి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సంఘాల కోమల, డాక్టర్ స్వామి నాయక్, బేరి దేవేందర్, అభిరామ్, వేణు,ఎర్ర రాజు , ప్రసాద్ నిత్యానందం, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు...!

### మార్చి 31 లోగా ఎల్.ఆర్.ఎస్. కు రుసుము చెల్లించిన వారికే 25 తగ్గింపు... హెల్ప్ డెస్క్ లను వినియోగించుకోవాలి

జనగామ టౌన్, మార్చ్ 6 ప్రభాత వార్త:

మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎల్ఆర్ఎస్ పై అవగాహన కల్పించేందుకు సంబంధిత అధికారులతో మున్సిపల్ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ రియల్ ఎస్టేటర్లకు భూ విక్రయ దారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 62 వేల దరఖాస్తులు లిళిళి కు వచ్చాయన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలో 16వేల దరఖాస్తులు వచ్చాయని, అందులో 3వేల దరఖాస్తులను పరిష్కరించామన్నారు.అనధికార వెంచర్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయినవారు మిగతా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించినచో 25 రాయితీ సదుపాయం వర్తిస్తుందన్నారు.సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్చి 31 లోగా ఈ సేవలను పొందవచ్చునన్నారు. మున్సిపల్ కలెక్టరేట్ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లు పెట్టామని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రం నెంబర్ 9948187334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నెంబర్ 8978207205 లో సంప్రదించవచ్చునని తెలియజేశారు. ఎస్.ఎం.ఎస్. లు రాకపోయినా హెల్ప్ డెస్క్ ల ద్వారా సమాచారం పొందవచ్చునన్నారు.లిళిళి కొరకు చేసుకున్న దరఖాస్తులలో చెల్లించిన సొమ్ములో తిరస్కరణ పొందిన దరఖాస్తులకు 10 శాతం మినహాయింపు చేసి మిగతా నగదు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు.లేఅవుట్ లేని స్థలాలు కొనుగోలు చేసి సమస్యలు తెచ్చుకోరాదన్నారు. స్థలాల పట్ల ప్రజలకు భద్రత ఇస్తూ తగిన న్యాయం చేకూర్చాలన్నారు మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించిన వారికే డిస్కౌంట్ పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎల్ ఆర్ ఎస్ చేసుకునేవారికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో కూడా హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.రియల్ ఎస్టేటర్లు ఎల్ఆర్ఎస్ పై వేసిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అపోహలను సందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జనగామ ఆర్డిఓ గోపి రామ్, డిటిసిపిఓ వీరస్వామి, జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, రవీందర్, సబ్ రిజిస్ట్రార్లు తాసిల్దారులు రియల్ ఎస్టేటర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గట్టయ్య మృతి పార్టీకి తీరని లోటు

నర్మెట, మార్చి 6 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగపురి గట్టయ్య మృతి పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం అన్నారు. మచ్చుపాడుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగపురి గట్టయ్య అనారోగ్యంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా గురువారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు . కార్యక్రమంలో ఓ బి సి సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిధిలో యాదయ్య గొల్లపెల్లి కుమారస్వామి, గొల్లపల్లి మురళి, గుండేటి వర్పతాలు , గొల్లపల్లి బాలచందర్ , ఎండి జావిద్, భూక్య జయరామ్ అంజయ్య, లింగరాజు, బుర్ర రాజు గౌడ్, నరేష్, లక్ష్మీనారాయణ ప్రసాద్ బుచ్చయ్య, చంద్రయ్య, నిఖిల్ సాయన్న యాదగిరి తదితరులు పాల్గొన్నారు.






# క్షతగాత్రులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

## -ఘటన వివరాలను తెలుసుకున్న ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త*

డివిజన్‌లోని చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో 40మంది కూలీలతో వెళుతున్న ట్రక్కు బోల్తా పడి ఒకరు మృతిచెంది పలువురికి గాయాలు కాగా గాయాల పాలైన వారిని నర్సంపేటలో ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ఆధ్వర్యంలో పరామర్శించారు. ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే హైదరాబాద్‌లో ఉన్నందున క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం రామానంద్ ఫోన్‌లో ఎమ్మెల్యేతో మాట్లాడారు.



అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్‌దాస్, ఆసుపత్రి సూపరిండెంట్ కిషన్‌లతో మాట్లాడుతూ గాయాల పాలైన వారికి మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని అదేవిధంగా ఏదైనా అవసరం ఉంటే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని బాదితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపినట్లు అన్నారు. రామానంద్‌తో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, నర్సంపేట మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ అయూబ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మసూద్‌బాయ్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అద్యక్షులు డిష్‌బాబా, మాజీ వార్డు మెంబర్లు గాజుల రమేష్, పేరం బాబురావు తదితర నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పర్చాలి

*నల్లబెల్లి, మార్చి 6, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం 2023 మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను వెంటనే అమలు పరచాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు తంగెళ్ల భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలో పోస్టు ఆఫీసు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ రాష్ట్ర కమిటి చైర్మన్ డా.సీమ సీనన్న పిలుపు మేరకు ఫిబ్రవరి 22 నుండి మార్చి 9 వరకు నిర్వహించే పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా పోస్టు కార్డు కార్యక్రమాన్ని ఉద్దేశించి మట్లాడుతూ మళిదశ ఉద్యమంలో 1200 మంది విద్యార్థులు బలిదానంతో వచ్చినటువంటి తెలంగాణ అందులో భాగంగా అనేక వర్గాలకు సంబంధించినటువంటి ఉద్యమకారులు మహిళలు, పురుషులు వివిధ రూపాలలో ఉద్యమాలు, నిర్వహించి వారు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అనేక ఇబ్బందులు ఈ రోజు వరకు వాళ్ల జీవనం విధానలో మార్పు జరగక పోవడం చాలా బాదాకరమన్నారు. 2023 కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలు అయితే ఏమైతే ఉన్నాయో అవి ఈ ప్రభుత్వం గుర్తించి వచ్చే జూన్ రెండు వరకు అమలు చేయాలని ఈ సందర్భంగా వారికి ఉత్తరం రాశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఉద్యమకారుల వారి ఆశ ఆకాంక్షలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఓదెల రవి, మండల కోశాధికారి కొత్తగట్టు ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు పల్లికొండ రవి, మండల సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ పాస్‌బుక్ ప్రింటర్‌ను ప్రారంభించిన ఎస్ఐ

*దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త*



మండలంలోని మందపల్లి గ్రామంలో గల టిజీబీ(తెలంగాణ గ్రామీణ బ్యాంక్) ఐరిక్స్ బ్యాంక్ మిత్ర రౌతు సౌందర్య సెంటర్‌లో గురువారం టీజీబీ మేనేజర్ మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు నూతన పాస్‌బుక్ ప్రింటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకు సేవల పట్ల అవగాహనతో ఉండాలన్నారు. గ్రామాలలో ఉన్న ప్రతి సీఎస్‌పీ సెంటర్‌లో తప్పనిసరిగా సైబర్ క్రైమ్ నెంబర్లు, పోలీస్‌శాఖ నెంబర్లను బ్యాంకు ఖాతాదారులకు తెలిసేలా పొందుపరచాలని ఎస్ఐ అన్నారు. ముందు జాగ్రత్తగా బ్యాంకు మిత్ర సెంటర్‌లోనూ సీసీ కెమెరాలను బిఘించుకోవాలని బ్యాంకు మిత్రలకు ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఐరెక్స్ ఛానల్ మేనేజర్ కొర్ర నరసింహ, వీవో అధ్యక్షురాలు మేదరి పద్మ, వీవోఏ అంబరగొండ మధురబాయ్, మహిళా సంఘాల బుక్ కీపర్ లింగాల సుమలత, బ్యాంకు మిత్రలు రైతు సౌందర్య, బొమ్మగాని, మమత, గంజి అనురాధ, జీపీ కారోబార్ వాడికారి బాబురావు, అంబరగొండ గోవర్ధన్, మేదరి సురేష్, లింగాల బుచ్చయ్య, మేదరి వీరమల్లు, వరికల బాబురావ్, బ్యాంక్ సిబ్బంది, చలువూరి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

*దుగ్గొండి, మార్చి 6, ప్రభాతవార్త*



వంద శాతం ఇంటి, నల్ల పన్నులు వసూలు అయ్యే విధంగా చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డులో వర్మికంపోస్టు ఎలా తయారు చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల పది లోపు ఇంటి, నల్లా పన్నులు వసూలు అయ్యే విధంగా గ్రామ పంచాయతీ సిబ్బంది చేయాలన్నారు. ఈ ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు వేణుప్రసాద్, ప్రవీణ్‌కుమార్, వైనాల రాజు, శ్రీకాంత్, ఎస్‌కే.యాస్మిన్, కావ్య, ఆనందకుమార్, నరేష్, అశోక్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాద బాధితులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మిరప తోట పనులకు వెళుతుండగా కోనాపురం గ్రామ సమీపంలో వాహనం బోల్తాపడగా జీడిగడ్డతండా గ్రామానికి చెందిన బానోతు సుక్యా అక్కడికక్కడే మృతిచెందగా మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు విషయం తెలుసుకున్నా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు వట్టె తిరుపతిరెడ్డిలు ఆసుపత్రికి చేరుకొని బాదితులను పరామర్శించి మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజిఎంకు తరళించారు. అలాగే బాదిత కుటుంబాలను మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దిన్, పోలెపెల్లి బిక్షపతి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.



## ఎమ్మెల్యే దొంతిని కలిసిన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

*నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన పీఆర్టియు అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి నేడు హనుమకొండలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పిఆర్‌టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

*నర్సంపేట, మార్చి 6, ప్రభాతవార్త*



సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైనదని డీజీపీ ఆఫీసు ఎస్.పి నాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే రాష్ట్ర వ్యాప్త ప్రేరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినందన నీయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనేక అంశాలపై ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖా అధికారులు సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు చదువుకునే పద్దతులు, జ్ఞాపకశక్తి, మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లు ఎదుర్కొని సమస్యలను అధిగమించి ఎలా ముందుకు పోవాలని సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డా.పరికిపండ్ల అశోక్, ప్రధానోపాధ్యాయులు కాంతారావు, ఉపాధ్యాయ బృందం, రాజేష్, వాణి, శౌరి, సురేష్, రాజమౌళి, నిర్మల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మిత్రుల ఆధ్వర్యంలో కుటుంబానికి చేయూత

*చెన్నారావుపేట, మార్చి 6, ప్రభాతవార్త*

మండలంలోని ముగ్ధంపురం గ్రామంలో బాధిత కుటుంబానికి మిత్రులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన చింతకాయల రాజశేఖర్ అనే యువకుడు ఇటీవలే మృతిచెందాడు. ఈ మేరకు అతనితో పాటు పదో తరగతి చదివిన 2009-2010 పూర్వ విద్యార్థులు విచారం వ్యక్తం చేశారు. మరోసారి కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా వారి కుటుంబానికి రూ.18వేలు అందించి మనోధైర్యాన్ని కల్పించారు. పూర్వ విద్యార్థులు, స్థానికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం గురించి చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని, నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా లేదా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటు, మరుగుదొడ్లు, కళాశాలలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు



నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య క్లోజ్డ్ వాహనంలో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించ కూడదని, నిశిత పరిశీలనతో విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. వైద్య సేవల కేంద్రాన్ని పరిశీలించి మందులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైతే తక్షణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఇన్స్పైర్ అవార్డు సాధించిన సింగరేణి పాఠశాల విద్యార్థిని

కోల్ బెల్ట్, మార్చి 06, (ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కుమారి మాచర్ల ఆశ్రిత కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ నిర్వహించిన పోటీలో పాల్గొని ఇన్స్పైర్ అవార్డును సాధించారు. సింగరేణి ఆధ్వర్యంలో నడిచే 9 పాఠశాలలలో భూపాలపల్లి మరియు మణుగూరు పాఠశాలలు మాత్రమే ఈ అవార్డు ను సాధించాయి. ఈ అవార్డు ద్వారా కేంద్ర ప్రభుత్వం పదివేల రూపాయల నగదును విద్యార్థినికి అందిస్తారు. అవార్డు గ్రహీత ఆశ్రిత ను భూపాలపల్లి ఏరియా జీయం ఏ రాజేశ్వరరెడ్డి, ఎడ్యుకేషన్ సెక్రటరీ జి శ్రీనివాస్ అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ మారుతి మరియు ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్ ఝాన్సి ఆ విద్యార్థిని కి ఆశ్రిత కు బొకే అందించారు. ఒక పుస్తకాన్ని బహుకరించి అభినందించారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

కోల్ బెల్ట్, మార్చి 06, (ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఒకటవ గని టెండల్ కార్మికుడుగా పనిచేస్తున్న భరత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక సుభాష్ కాలనీ లోని అమృత వర్షిణి వృద్ధాశ్రమములో వృద్ధులకు అన్నదానం చేసి, ఆక్వా వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ ని ఆశ్రమమునకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మరియు ఆత్మీయత సేవా సొసైటి వారు భరత శ్రీనివాస్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సుఖసంతోషాలు మరియు వారి పిల్లలకు విద్య బుద్ధులు కలగాలని మనస్ఫూర్తిగా భగవంతున్ని ప్రార్థించడం జరిగినది. శ్రీనివాస్ సతీమణి భరత రజిత శ్రీనివాస్ , కుమారులు చెర్రీ, సిద్ధు లు, ఆశ్రమం నిర్వాహకులు కుసుమ శైలజ శ్యామ్ ప్రసాద్, ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యన మహేందర్, బంధుమిత్రువులు పాల్గొన్నారు.

## విద్యార్థులను జాగ్రత్తగా పరీక్షా కేంద్రాల్లో తరలించాలి

భూపాలపల్లి, మార్చి 06, (ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని11 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు మరియు 6 ఆదర్శ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్లు , ప్రిన్సిపాల్ లతో అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి జూమ్ మీటింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు రవాణా చేయు సందర్భాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తప్పనిసరిగా ఒక ఉపాధ్యాయున్ని ఎస్కార్ట్ గా విద్యార్థులతో పంపాలని, దూర ప్రాంతం ఉన్న పాఠశాలలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీకి ఆదేశించారు. అలాగే విద్యార్థులు పరీక్ష వ్రాసి వచ్చిన తర్వాత ఆహార విషయాలలో శ్రద్ధ వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ ఆర్టీసీ, మైనారిటీ, సోషల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

## మనస్థాపనతో యువతి ఆత్మహత్య

చిట్యాల, మార్చి 6 (ప్రభాతవార్త :



మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి పల్లవి (19) అనే యువతి ఇంట్లో ఉరి వేసుకుని గురువారం ఆత్మహత్యకు పాల్పడింది. పల్లవి ఆమె తల్లి విజయ ఇద్దరు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. వైద్యానికి డబ్బులు లేక పోవడంతో మనస్తాపానికి గురైన పల్లవి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

చిట్యాల, మార్చి 6 (ప్రభాతవార్త :



మండలంలోని లక్ష్మీపురం తండ గ్రామంలో ఓ మైనర్ బాలికకు వివాహం జరుగుచుండగా సమాచారం అందుకున్న రెండవ ఎస్సై ఈశ్వరయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురువారం అడ్డుకున్నారు. గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికకు తల్లిదండ్రులు వివాహం జరుపుతున్నారని సమాచారం అందినట్లు చెప్పారు. సిఐ మల్లేష్ ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి బాలిక వివాహాన్ని నిలిపివేయడం జరిగిందని ఎస్సై ఈశ్వరయ్య తెలిపారు. తల్లిదండ్రులకు, బాలిక కు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు జిల్లా ఆఫీసుకు తీసుకు వెళ్లడం జరిగిందని వారు పేర్కొన్నారు. వారి వెంట హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ లింగన్న, నాగరాజు, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

గణపురం మార్చి 06 (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వినయ్ హాస్పిటల్స్ నిర్వాహకులు చెలుమల్ల స్వరూప, సంపత్ దంపతులు వారి కుమారుడు వినయ్ 9వ సంవత్సర జ్ఞాపకార్థం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన సంపత్ స్వరూప దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

జయశంకర్ వార్త

## బ్రహ్మోత్సవాల ప్రచార రథలు ప్రారంభం

రేగొండ, మార్చి 6 (ప్రభాతవార్త :



ఈనెల 9 నుంచి 16 వరకు మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ జాతరకు ప్రచారం కల్పించేందుకు గురువారం ఆలయ ఛైర్మన్ ముల్కనూరి బిక్షపతి ప్రచార రథలను ప్రారంభించారు. మండలంలోనే కాకుండా జిల్లాలో పలు గ్రామాల్లో పలు మండలాల్లో ఆటోలలో తిరుగుతూ బ్రహ్మోత్సవాల కరపత్రాలు, గోడ పత్రికలు వేసేందుకు ఆటోలను ఏర్పాటు చేశారు. ఈ ఆటోలను ఆలయం ముందు ఉంచి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ జాతర బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆలయ ఛైర్మన్ ముల్కనురి బిక్షపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్

రేగొండ, మార్చి 6 (ప్రభాతవార్త :

ఈనెల 9 నుంచి 16 వరకు జరిగే కోడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారిని డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ కోడవటంచ లక్ష్మీ నరసింహస్వామి జాతరలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరలో 108 వాహనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ సంక్రమిక నిర్వహణ వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా హైపర్ టెన్షన్ బిపి, డయాబెటిస్ షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని వారికి పరీక్ష నిర్వహించి ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. పల్లె దవఖానా డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

భూపాలపల్లి, మార్చి 06, (ప్రభాతవార్త



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అందుకు నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అని దొంగల రాజేందర్అన్నారు . ఈ సందర్భంగా భూపాల్ పల్లి అంబేద్కర్ సెంటర్లో కార్యకర్తలతో స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకోవటం జరిగింది. అనంతరం బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ మాట్లాడుతూ కరీంనగర్ నిజామాబాద్ మరియు ఆదిలాబాద్ మెదక్ లో జరిగిన గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు మల్కా కొమురయ్య చిన్నమైల్ అంజిరెడ్డి ఘనవిజయం సాధించడం జరిగిందన్నారు. ఘనవిజయం కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో హామీలు ఇచ్చి తుంగలో తొక్కినటువంటి కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొంద పెట్టడం జరిగిందన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని స్థానిక సంస్థల్లో బిజెపికి మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల రాజయ్య, జిల్లా నాయకులు ఊరటి మునేందర్, చెక్క శంకర్, పొన్నాల కొమురయ్య గుండె శ్రీనివాస్, ఐలు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణలో 25శాతం రాయితీ

**-ఈ నెల 31వరకు అవకాశం**

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**

మహబూబాబాద్ టౌన్,మార్చి 6,(ప్రభాతవార్త: గత 2020లో రూ.1000 కట్టి ఎల్ఆర్ఎస్‌కై ధరఖాస్తు చేసుకున్న వారు తమ ప్లాట్ల ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరణ చేసుకోవాలని ఈ నెల 31లోపు చేసుకున్న వారికి ప్రభుత్వం 25శాతం రాయితీ కల్పిస్తుందని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ చేయడానికి మున్సిపాలిటి, మెప్మా ఆధ్వర్యంలో ఐదు టీంలను ఏర్పాటు



చేశామన్నారు. గత 2020లో ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకున్న వారు 12,221కి గాను 1670మందివి క్రమబద్ధీకరణ అయ్యాయని మిగిలిన వారు మున్సిపాలిటి వారు ఏర్పాటు చేసిన టీంల ద్వారా తమ ఎల్ఆర్ఎస్‌లను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ పూర్తిచేసుకున్న వారికి ఇంటి నిర్మాణంకై ప్రభుత్వం నుండి లోన్, ఇంటి పర్మిషన్ ఇతర సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఎల్ఆర్ఎస్‌లను క్రమబద్ధీకరణ చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు. ఎల్ఆర్ఎస్ చేసుకునే ప్రతి ఒక్కరు స్థానిక మున్సి పాలిటిలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్, టిపిఓ సాయి, టిపిఎస్ ప్రవీణ్, మెప్మా ఆర్‌పిలు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

**-సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి**

బయ్యారం,మార్చి 6,(ప్రభాతవార్త:



అమరుల ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర నాయకులు బండారు ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని బాలాజిపేట గ్రామంలో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి నాయకులు తోకల వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన మొద్దుల నర్సయ్య సంతాపసభలో వారు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ నర్సయ్య తల్లి శాంతమ్మ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. అక్రమ కేసులను లెక్కచేయకుండా జైలు జీవితాన్ని గడిపారని ఈ క్రమంలో తల్లి వారసత్వాన్ని నర్సయ్య విద్యార్థి దశ నుండే విప్లవోద్యమాలకు ఆకర్షితుడై సిపిఐ ఎం.ఎల్ పార్టీలో సభ్యునిగా చేరి అనేక ప్రజా పోరాటాలలో ముఖ్య భూమిక పోషించాడన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ విప్లవ రాజకీయాలను అణువనువునా జీర్ణించుకున్న వ్యక్తి నర్సయ్య అని కొనియాడారు. అలాంటి వ్యక్తి భౌతికంగా నేడు మన నుండి దూరంకావడం బాధాకరం అన్నారు. ఈ సభలో జిల్లా నాయకులు మోకాళ్ల మురళీకృష్ణ, యాకన్న, రాకేష్, వీరభద్రం, మురళి, రమేష్, పిఓడబ్ల్యూ నాయకురాలు సునిత, వెంకన్న, రామదాసు, రాజు, హరిసింగ్, వీరభద్రం, సహదేవ్, సుగుణ, సురేష్, వెంకన్న, జోగేష్ పాల్గొన్నారు.

## అక్రమ గంజాయి రవాణాదారుడి అరెస్ట్

**-రూ.5,05,100 విలువైన గంజాయి స్వాదీనం**

**-రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి 6,(ప్రభాతవార్త:



గంజాయి అక్రమంగా రవాణాకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య తెలిపారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలోవారు వివరాలు వెల్లడిస్తూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనిగపురం రోడ్డులోని బాలాజిగార్డెన్ క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక వ్యక్తి బ్యాగ్‌తో అనుమానాస్పదంగా పారిపోతుండగా అతన్ని పట్టుకొని అతన్ని విచారించగా అతడు ఒరిస్సా రాష్ట్రం గంజం జిల్లా బానే మండలం బడఖరిడకు చెందిన బరున బరడ్ అనే వ్యక్తి సూరత్‌లో కూలి పనులు చేస్తు డబ్బులు సరిపోకపోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఒడిస్సా నుండి గోపాల్ అనే వ్యక్తి నుండి తక్కువ ధరకు రూ.10.102కేజిల గంజాయిని కొనుగోలు చేసి సూరత్‌లో అధిక ధరకు విక్రయించుటకు విజయవాడ మీదుగా వెళ్తున్న క్రమంలో మహబూబాబాద్‌లో పోలీసులు తనిఖీలు చేస్తున్నారని ట్రైన్ దిగి తొర్రూరు మీదుగా వరంగల్ వెళ్లుటకు ఆటో ఎక్కగా స్థానిక బాలాజిగార్డెన్ వద్ద పోలీసులు తనిఖీ చేయడాన్ని చూపి ఆటో దిగి పారపోతుండగా అతన్ని రూరల్ ఎస్సై దీపికతో పాటు సిబ్బంది అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. అతని వద్ద నుండి 10.102కేజిల గజాయి, ఒక మొబైల్‌ఫోన్‌ను స్వాదీనం చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న రూరల్ సిఐ సర్వయ్య, రూరల్ ఎస్సై దీపిక, ప్రొబేషనరీ ఎస్సై నరేష్, పోలీస్ కానిస్టేబుల్స్ బాలరాజు, అశోక్, సంతోష్, కిషన్, ఉమ జిల్లా ఎస్పి అభినందించారు.

## స్వామివారిని దర్శించుకున్న ఎస్పి నాగరాజు

కురవి,మార్చి 6,(ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని ఎస్పి నాగరాజు గురువారం దరిర్శంచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని సాదరంగా ఆహ్వానించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి నాగరాజు మాట్లాడుతూ గతంలో మహబూబాబాద్ డిఎస్పిగా పనిచేసినప్పుడు కేవలం 13నెలలు మాత్రమే ఇక్కడ విధులు నిర్వహించానని ఆ తక్కువ సమయంలోనే ఈ ప్రాంత పెద్దలతో ఏనలేని బంధం ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఐజి ఆఫీస్‌లో డిఐజిగా పనిచేస్తున్నానని తన రిటైర్‌మెంట్ అనంతరం మహబూబాబాద్‌లో నివాసం ఉండనున్నట్లు వారు తెలిపారు. అనంతరం కురవి ఆలయ మాజీ చైర్మన్ రాజునాయక్, రిటైర్డ్ ఆలయ సీనియర్ అసిస్టెంట్ బాదె వెంకన్న వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అనిల్‌కుమార్‌శర్మ, రమేష్, శ్రీనివాసులు, పుణ్యమూర్తి, విజయ్, అభిలాష్, ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి నాగరాజును కలసిన సేవాలాల్ నాయకులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి 6,(ప్రభాతవార్త:



మహబూబాబాద్‌లో గతంలో పోలీస్ శాఖలో డిఎస్పిగా నాగరాజు విధులు నిర్వహించి ప్రస్తుతం ఎఐజి డిజిపి కార్యాలయంలో అడ్మిన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం మహబూబాబాద్‌కు వచ్చిన సందర్భంగా సేవాలాల్ నాయకులు సేవాలాల్ వెంకన్న, ధరావత్ మోతిలాల్, గుగులోతు నందులాల్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# జన జాతరను ఘనంగా నిర్వహించాలి

**-సమాజాన్ని మార్చే శక్తి స్త్రీలకే ఉంది**

**-కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి**

మరిపెడ,మార్చి 6,(ప్రభాతవార్త: ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని మహాత్మజ్యోతిరావుపూలే, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సభలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో కెవిపిఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జినక సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం స్త్రీలకు



పురుషులతో సమానంగా హోదా కల్పించే లక్ష్యంతో దేశంలో వివిధ ప్రణాళికలు భారత రాజ్యాంగంలో రూపొందించబడ్డాయని కాని ఆచరణలో వాటిని అమలు చేయకుండా పాలకులు తుంగలో తొక్కారని విమర్శించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆదునిక స్త్రీ నూతన పురోగతిని సాదిస్తున్నప్పటికీ గతకాలపు పితృస్వామ్య వ్యవస్థలో ఆదిపత్య దోరణి నుంచి మహిళలకు పూర్తిగా విముక్తి లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు కల్పించిన చట్టాలు సక్రమంగా అమలుచేయకపోవడంతో వారిపై రోజుకోక హింస జరుగుతుందన్నారు. మహాత్ములను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు వెళ్లాలని, అందుకే కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్‌మాసంలో మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలని అన్నారు జిల్లాలోని అన్ని మండలాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నలచ్చయ్య, కెవిపిఎస్ సభ్యులు నందిపాటి నవీన్, వెంకటేష్, సుజాత, ఉపేంద్ర, సోమయ్య, మహేశ్వరి, గంగ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

కురవి,మార్చి 6,(ప్రభాతవార్త:



కురవి మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురవి ప్రభుత్వ హై స్కూల్లో అనేకమంది విద్యను అభ్యసించి నేడు ఉన్నతస్థాయిలో ఉన్నారని అటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రైవేట్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని కొందరు చూస్తున్నారని వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. కురవిలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయకపోతే రాబోయే ఎన్నికల్లో యువత నుండి భంగపాటు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరేందర్ నాయకులు గణేష్, మహేష్, వినయ్, ప్రమోద్, వినయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అహర్నిషలు శ్రమిస్తున్న కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలి

**-శాసనసభ్యుల ఎమ్మెల్సి స్థానానికి ఒక్క అవకాశం కల్పించాలి**

*గార్ల, మార్చి6 ప్రభాతవార్త:*

అధికారంలో లేకున్న కష్టకాలంలో కాంగ్రెస్‌పార్టిని అంటిపెట్టుకొని పార్టి అభివృద్ధికి, పార్టి అభ్యర్థి గెలుపుకు అహర్నిషలు కృషిచేస్తున్న కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలని పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు కాంగ్రెస్‌పార్టి అధిష్టానాన్ని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని కాంగ్రెస్‌పార్టి కార్యాలయం గాంధిభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టి వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,లను ఇల్లందు మండల కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు పులి సైదులుతో కలిసి ఆయన వారిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పార్టికి చేస్తున్న



సేవలను పార్టి అధిష్టానం గుర్తించాలని కోరుతూ వేర్వేరుగా వారికి వినతి పత్రాలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు యేండ్ల తరబడి పార్టిని అంటుపెట్టుకుంటు జెండాను మోస్తు గ్రామాలలో పార్టి మరింత బలోపేతానికి కృషి చేస్తు స్థానిక సంస్థల, నియోజకవర్గ ఎన్నికల్లో పార్టిఅభ్యర్థి గెలుపుకోసం సైనికుల్లా శ్రమించడం జరిగిందని తెలిపారు. పార్టి అధికారంలో లేని గడ్డుకాలంలో సైతం పార్టిలను మారకుండా జీవితకాలం కాంగ్రెస్ జెండాను మోయాలని నిర్ణయం తో నిబంధనలకు కట్టుబడి పార్టికోసం అహర్నిషలు శ్రమిస్తున్న కరుడుగట్టిన కార్యకర్తలమన్నారు. గడ్డుకాలంలో సైతం పార్టి అభ్యర్థుల గెలుపుకోసం అహర్నిషలు శ్రమించిన పార్టి కార్యకర్తలను అధిష్టానం గుర్తించాలని, రానున్న శాసనసభ్యుల ఎమ్మెల్సి ఎన్నికల్లో పార్టి అభ్యర్థిగా ఒక్క అవకాశం అందించి కష్టకాలంలో పార్టికి అండగా నిలిచినందుకు గాను ఎదుగుదలకు, ప్రజాసేవకు వెన్నుతట్టి సహకరించాలని కోరారు.

# తొర్రూరు వార్త

## నష్టపరిహారం చెల్లించకుంటే అడ్డుకొని తీరుతాం

*గార్ల, మార్చి6 ప్రభాతవార్త:*



మూడు తరాలుగా మండల పరిధి మద్దివంచ గ్రామంలోని రైల్వేలైను సమీపంలో గిరిజనులు సేద్యం చేసుకుంటున్న భూములను సంబందిత కాంట్రాక్టర్లు ద్వంసం చేస్తున్నారని, భూములకు నష్టపరిహారం చెల్లించకుంటే పనులను అడ్డుకుంటు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జడ సత్యనారాయణ హెచ్చరించారు. ద్వంసం చేసిన భూముల వద్ద పార్టి ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు తహశీల్దార్ గ్రామంలో గ్రామసభ జరిపి భూములు నష్టపోయిన రైతులకు 28వేల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి నేటికి అందించలేదన్నారు. 18మంది రైతులు తమ భూములను కోల్పోయారని, రైతుల భూములను దురాక్రమణ చేయడం సరికాదని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో న్యూడెమక్రసి నాయకులు గౌనిమల్లేషం, మాజీ సర్పంచ్ కుషిని బాబురావు, ముళ్ళరంగారావు, చెవుకాయల పిచ్చయ్య, శ్రీను, కృష్ణ, చోటేమియా, తదితరులున్నారు.

## శ్రీరంగంకు విశ్వశాంతి జాతీయ స్థాయి ఉగాధి పురస్కారం

*పర్వతగిరి, మార్చి 6, ప్రభాతవార్త*



మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన చిందు యక్షగాని కళాకారుడు గజవెల్లి శ్రీరంగంకు విశ్వశాంతి జాతీయ స్థాయి ఉగాది పురస్కారం అవార్డు వరించింది. 30 ఏళ్ళుగా వరంగల్ జిల్లాలోనే కాకుండా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రేడియో, టీవీ రవీంద్రభారతిలో పలు ప్రదర్శనలిచ్చారు. అతని ప్రతిభను గుర్తించిన శ్రీఆర్యాని సకల కళావేదిక వ్యవస్థాపక అద్యక్షులు డా.దూడపాక శ్రీధర్, జాతీయ స్థాయి ఉగాధి పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ నెల 5న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందించి సత్కరించారు.

## పూణేలో టెక్నికల్ ఎక్స్పోజర్ విజిట్లో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు

*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 6 ప్రభాత వార్త*

ఖమ్మం మున్సిపల్ కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులు పూణేలోని టెక్నికల్ ఎక్స్‌పోజర్ విజిట్ ప్రోగ్రామ్‌లో భాగంగా, వారు డాక్టర్ నాయుడు ఎస్టీపి (115ఎంఎల్‌డి) ని సందర్శించారు, ఇది పూణేలోని 50 లక్షల జనాభాకు మురుగునీటిని నిర్వహించే అంత సౌకర్యం అంతమైన ది. ఇన్లెట్ చాంబర్, స్క్రీన్ ఛానల్, ఏరేషన్ చాంబర్, క్లోరిన్ కాంటాక్ట్ ట్యాంక్, స్లడ్జ్ థికెనర్, డైజెస్టర్ మరియు అవుట్‌లెట్ ఫిల్ట్రేట్ సమ్ప్‌తో సహా దాని శుద్ధి ప్రక్రియ గురించి వారు తెలుసుకోవడం జరిగినది. ప్రస్తుతం పూణేలో ఎస్టిపి స్టెప్స్ 9 11 నడుస్తోంది, నిర్మాణం కొనసాగుతోంది. నాయుడు ఎస్టీపి పూణేలో అతిపెద్దది..

## 44వ డివిజన్లో రైతు బజార్ ను పరిశీలించిన మున్సిపల్ అధికారులు

*ఖమ్మం కార్పొరేషన్ మార్చి 6 ప్రభాత వార్త*

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 44 డివిజన్లో అన్ని సౌకర్యాలతో రెడీ అవుతున్న రైతు బజార్ ను గురువారం ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించడం జరిగినది. ఈ రైతు బజార్ పాత బస్టాండ్ దగ్గరలో ఉండటం వల్ల ఇక్కడికి ఎక్కువగా ఖమ్మం చుట్టుపక్కల కూరగాయలు ఆకుకూరలు పండించే రైతులు రైతులు రావడానికి అవకాశం ఉందని, ఎక్కువమంది ఖమ్మం చుట్టుపక్కల గ్రామాలకు ఊర్లకి వెళ్లేవారు కూరగాయలు కొనుక్కోడానికి సౌకర్యమంతమైన ప్రదేశం అందరికీ అనువుగా ఉండే ప్రదేశం భావిస్తున్నారు. ఈ రైతు బజార్ నిర్మాణ పనులు పనులు తుదిదశకి చేరుకున్నాయి ఈ రైతు బజార్లో కూరగాయలు ఆకుకూరలు విక్రయించేందుకు రైతులకు ఆసక్తి ఎక్కువగా చూపిస్తూ ఉంటారు ఎందుకనగా ఇక్కడ హాస్పిటల్స్ మరియు కాలేజెస్ మరియు బస్టాండ్ దగ్గరగా ఉన్నందున ఇక్కడ కొనేవారు ఎక్కువగా ఉంటారు ఎక్కువగా వస్తారుఈ రైతు బజార్ కూరగాయల అమ్మకానికి వచ్చిన వారు మరియు కొంటానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఆడవారి కోసం మగవారి కోసంసపరేట్గాటాయిలెట్స్ ,డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేయడం అయినది.

## వర్గీకరణలో లోపాలను ప్రభుత్వమే సవరించాలి

**మాదిగల ఆత్మ గౌరవ డప్పు మహా ప్రదర్శన**

**మాదిగలకు మంత్రివర్గంలో 02 స్థానాలు కల్పించాలి**

**ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ**

*వరంగల్ కలెక్టరేట్ మార్చి 06 ప్రభాతవార్త :*



ఎస్సీ వర్గీకరణలో ఉన్న లోపాలను ప్రభుత్వమే సవరించాలి. మాదిగలకు మంత్రి వర్గంలో రెండు స్థానాలు కల్పించాలని ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లీళిశీళీ ఆధ్వర్యంలో డప్పులతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లీళిశీళీ సంగెం మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా లీళిశీళీ,లీళీశి రాష్ట్ర నాయకులు, వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, లీళిశీళీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ, లీళిశీళీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ గార్లు హాజరై డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాల వేసి ప్రదర్శన చేసి అనంతరం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై డాక్టర్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోటు పాట్లని సవరించి ఈ రాష్ట్రంలో 15 లక్షలు ఉన్న మాల సామాజిక వర్గానికి 5 కేటాయిస్తే! 32 లక్షల కు పైగా జనాభా ఉన్న మాదిగలకు 11 కేటాయించాల్సిన అవసరం ఉన్నది అంతేగాక ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా కేటాయించడం వల్ల లీది లలో ఉండే కింది స్థాయి కులాలకు సామాజిక న్యాయం జరగలేదు అందుకని వర్గీకరణను నాలుగు (తితీదిది) గ్రూపులుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగలకు రెండు స్థానాలు కల్పించి సామాజిక న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నేడు జరగబోయే క్యాబినెట్ సమావేశాల్లో ఇట్టి ప్రతిపాదనలను అమలు అయ్యే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో... లీళిశీళీ సంగెం మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు మాదిగ, లీళిశీళీ సీనియర్ నాయకులు గుండేటి లవ కుమార్, మెట్టుపల్లి ఏలియా, మాజీ లీశిగిది మెట్టుపల్లి మల్లయ్య, గుండేటి లక్ష్మీనారాయణ, బొజ్జ సురేష్ చిర్ర గణేష్ మాదిగ, లీళిశీళీ రంగెంపేట గ్రామ అధ్యక్షులు ఇమ్మడి అఖిల్ మాదిగ,కొల్కనూరి రవీందర్, రవిరాజు, చిర్ర కృష్ణ మాదిగ,శివాజీ మాదిగ,రాకేష్ మాదిగ, పోషాలు,రమేష్, చిర్ర అఖిల్ మాదిగ కట్టయ్య,సురేష్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన సదస్సు

*చిన్నగూడూరు,మార్చి6,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన చిన్నగూడూరు మండలంలోని తుమ్మల చెరువు తండాలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధి దారులకు పలుసూచనలు ఈ కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణసంస్థ అధికారి లాల్‌సాహెబ్, తహశీల్దారు మహబూబ్‌అలీ, మండల అభివృద్ధి అధికారి రామారావు, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*పర్వతగిరి, మార్చి 6, ప్రభాతవార్త*



వాసవి కళ్యాణ మండపంలో జరిగిన గొర్రెకొంట పూలమ్మ-శ్రీనివాస్ కుమారుడు గొర్రెకుంట రఘు-కావ్య వివాహ వేడుకకు జమలాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్యయాదవ్ హాజరై వదూవరులను ఆశీర్వదించారు. అనంతరం బెల్లకొండ నాగయ్య స్వరూప ద్వితీయ పుత్రిక స్వప్న నవీన్‌ల వివాహ వేడుకకు హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జిల్లా హరీష్, కారింగుల అరవింద్, యూత్ అధ్యక్షులు గోదారి రాజు, జిల్లా రాజబాబు, జిల్లా సతీష్, పల్లకొండ సమ్మయ్య, జిల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యకు సూర్యాభిషేకం

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త

గూడూరులోని సనాతన శివాలయంలో గురువారం ఉదయం అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. ఉదయ భానుని లేత కిరణాలు ఆలయంలో శివలింగాన్ని అభిషేకించాయి. ప్రాచీన శివాలయాల నిర్మాణాల్లో ఒక ప్రత్యేకత దాగి ఉంది. ఆరు మాసాల కొకసారి ఉత్తరాయణ, దక్షిణాయన ఆరంభ సమయాల్లో సూర్య కిరణాలు నేరుగా గర్భగుడిలో ఉన్న శివలింగాన్ని తాకుతాయని పెద్దలు చెప్పే మాట. సూర్య కిరణాలు శివలింగంపై ప్రసరిస్తున్న సమయంలో భక్తులు దర్శించుకుంటే స్వామి కృప లభిస్తుందని కూడా చెపుతారు. కాగా గురువారం ఉదయమే స్థానిక శివాలయంలో కొద్దిసేపు ఇలా శివలింగం ఉన్న గర్భగుడిలో సూర్య కిరణ శోభ కనువిందు చేసింది. పరిసరాల్లో ఉన్న భక్తులు ఈ దృశ్యాన్ని చూసి పులకించి పోయారు. ఆలయాన్ని తెరిచిన అర్చకుడు ఈ దృశ్యాన్ని తన సెల్ కెమెరాలో బంధించి సోషల్‌మీడియాలో పోస్ట్ చేసారు.



## విర(గ)బూసిన మోదుగు అందాలు

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త

హోలీ పర్వదినానికి-మోదుగు పువ్వుకు ప్రత్యేక అనుబంధం ఉంది. వసంత రుతువులో ఆకులు రాలి తిరిగి చిగురించే దశలో మోదుగు పూలు పూస్తాయి. అదే సీజన్‌లో హోలీ పండుగ కూడా వస్తుంది. వెనకటి రోజుల్లో ప్రకృతి సిద్ధంగా దొరికే రంగులతో హోళీ కేళీ కొనసాగించే వారు. అందులో మోదుగుపువ్వుతో తయారు చేసిన రంగులను కూడా వాడేవారని పెద్దలు చెపుతుంటారు. మరో వారం రోజుల్లో రంగుల రంగేళి హోలీ పండుగ వస్తుండగా ప్రస్తుతం విరబూసిన మోదుగుపువ్వు అందాలు అడవి బాటల్లో దర్శనమిస్తున్నాయి. బాటసారులకు కనువిందు చేస్తున్నాయి. ఊరి పొలిమేరల్లో, చిట్టడవుల ప్రాంతాల్లో, దట్టమైన అడవుల్లో కూడా ఉండే మోదుగు చెట్లు ఎక్కడ చూసిన విరగబూసి కనిపిస్తున్నాయి. ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి ప్రసాదించిన ఇలాంటి దృశ్యాలను మీరూ ఆస్వాదించండి మరి.



## గూడూరులో హుసేన్‌నాయక్ జన్మదినం

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ జన్మదిన




వేడుకలను ఆయన స్వంత మండలమైన గూడూరు మండలంలో బిజెపి శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హుసేన్‌నాయక్ ప్లెక్సీ ముందు బర్త్‌డే కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కరతాళ ధ్వనుల మధ్య ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలానికి చెందిన పలువురు ఆ పార్టీ నాయకులు, ఆయన అభిమానులు హైదరాబాద్‌కు తరలివెళ్లి స్వయంగా హుసేన్‌నాయక్‌ను కలిసి బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు.

## శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త

మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వాంకుడోతు తరుణ్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. కెసిఆర్ మెచ్చిన నేతగా శంకర్‌నాయక్ మహబూబాబాద్ నియోజకవర్గం నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసాడని అన్నారు. జిల్లాను సాధించడంలో, విద్యా సంస్థలను రప్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. జిల్లాలో బిఆర్ఎస్ బలోపేతం కొరకు పార్టీ నుండి శంకర్‌నాయక్‌కు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు.

## మళ్లీ షెడ్డుకు పరిమితమైన అంబులెన్స్!

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త

గూడూరు సిహెచ్‌సికి చెందిన అంబులెన్స్ సాంకేతిక లోపంతో మళ్లీ షెడ్డులోకి చేరింది. వారం రోజులుగా ఈ అంబులెన్స్ బయటకు తీయడం లేదు. ప్రభుత్వ 108 అంబులెన్స్‌లు అందుబాటులో ఉండని సమయంలో అత్యవసర పరిస్థితిలో పేషంట్ స్వంత ఖర్చులతో సమీప ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్ ఉపయోగిస్తారు. ఐదేళ్ల క్రితం అప్పటి




ఎంపి చొరవతో డిఎంఎఫ్ స్కీం కింద గూడూరు సిహెచ్‌సికి దీనిని కేటాయించారు. అప్పటి నుండి ప్రజలు ఈ అంబులెన్స్ సేవలు పొందుతున్నప్పటికీ మధ్యమధ్యలో ఇలా మొరాయించడం సాధరణంగా మారిపోయింది. అయితే అంబులెన్స్ నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించడం లేదని, దీంతో దీని నిర్వహణ తమకు భారంగా మారిందని గతంలో కొన్ని సందర్భాల్లో ఆసుపత్రి వర్గాలు వాపోయారు. తిరిగి ఏదోలాగా అంబులెన్స్ సేవలను పునరుద్ధరిస్తూ వస్తున్నారు. కాగా వారం రోజుల క్రితం మళ్లీ ఈ వాహనం ముందుకు కదలక మొరాయించడంతో షెడ్డులో పెట్టి ఉంచారు. హన్మకొండలోని మెకానిక్ షెడ్డుకు తీసుకువెళితే తప్ప దానిని ఉపయోగంలోకి తెచ్చే పరిస్థితి లేదని అంబులెన్స్ డ్రైవర్ చెపుతుండగా ఆసుపత్రి వర్గాలు ఏం చేస్తాయనేది ప్రశ్నగా మిగిలింది. ఉన్నతాధికారులు దీనిపై ధృష్టి సారించి మర్మతులకు నిధులు కేటాయించి అంబులెన్స్‌ను తిరిగి ఉపయోగంలోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్ఐ

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి గురువారం సందర్శించారు.



ఈనెల 5 నుండి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మండలంలోని కళాశాలలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు గురువారం తొలి పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 214 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు సిఎస్ పరుశురాములు తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసరాలను పరిశీలించిన ఎస్ఐ పలు సూచనలు చేసారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో సెక్షన్ 163 అమలులో ఉంటుందని, ఎవరు కూడా ఎలాంటి న్యూసెన్స్‌కు పాల్పడే ప్రయత్నం చేయవద్దని, పరీక్షలు ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని ఎస్ఐ కోరారు.

## అర్చకుడి గృహ నిర్మాణానికి భూమిపూజ

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ కార్యాచరణ నేపథ్యంలో పూజారి కొరకు నిర్మించనున్న గది నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ నిర్వహించారు. పూజారి గృహ నిర్మాణం కొరకు మాజీ ఎంపి కవిత అప్పట్లో మంజూరు చేసిన రూ.10 లక్షలతో ఈ నిర్మాణం చేపడుతున్నట్లు మాజీ సర్పంచ్ తులసీరాం తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో గ్రామపెద్ద బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డితో పాటు నలమాస యాకయ్య, భూక్య వెంకన్న, ముత్యం సుధాకర్, భీమగాని యాదగిరి, దార్ల రాములు, కుడికాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.






## పద్మశాలి మహాసభకు తరలిరావాలి

కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త

ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న అఖిల భారత, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభకు పెద్దెత్తున తరలివచ్చి



విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు కోరారు. ఈమేరకు గురువారం కేసముద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు అనుమాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సామల నరసయ్య, ఇతర ప్రతినిధులు బొమ్మ వెంకటేశ్వర్లు, పరికిపండ్ల అశోక్, మామిడాల శ్రీనివాస్, సామల రమేష్, శంకర్‌లింగం, కుమార్, బత్తుల కృష్ణ, జంజిరాల సోమేశ్వర్, కృష్ణమూర్తి, సూరయ్య, రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

## రైలు నుండి పడి మృతి

కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త

గుర్తుతెలియని రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కేసముద్రం సమీపంలోని రైల్వే ట్రాక్‌పై జరిగింది. ఇంటికన్నె-కేసముద్రం స్టేషన్ల మధ్య డౌన్ లైన్‌లో గురువారం ఉదయం గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని కనుగొని వరంగల్ ఎంజిఎం మార్చురి తరలించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ పి రాజు తెలిపారు. మృతుడి వయసు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందని, శరీరం నడుము వద్ద తెగి కాళ్లు, శరీరం వేరైపోయాయని తెలిపారు. మృతుడు నలుపు రంగు ప్యాంటు, పసుపు రంగు టి షర్టు ధరించి ఉన్నాడని, ఛాతిపై విటి అనే ఆంగ్ల అక్షరాలతో పచ్చబొట్టు ఉందని తెలిపారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు ఎలాంటి ఆధారాలు లభించలేదని, తెలిసిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

## హైస్కూల్‌ను సందర్శించిన ఎఎంఓ

కేసముద్రం, మార్చి 6, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్‌ను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ గురువారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న ఎస్ఎస్‌సి ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను సిద్ధం చేసేందుకు ప్రీ ఫైనల్ పరీక్షలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు సబ్జెక్టుకు సంబంధించి తమకున్న సందేహాలను సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆయన వెంట హెచ్ఎం కోట కనకయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.



## బాలసదనానికి అనాథ బాలిక

గూడూరు, మార్చి 6, ప్రభాతవార్త

మండలంలోని రాజనపల్లి గ్రామానికి చెందిన అనాథ బాలిక బండి రాజేశ్వరిని మహబూబాబాద్‌లోని స్త్రీశిశు సంక్షేమశాఖ బలసదనానికి తరలించారు. చైల్డ్ హెల్ప్‌లైన్‌కు అందిన సమాచారం మేరకు సంబంధిత సిబ్బంది గురువారం ఉదయం రాజనపల్లికి చేరుకోగా స్థానిక అంగన్‌వాడీ టీచర్ విమల సాయంతో మహబూబాబాద్‌కు తరలించి సిడబ్ల్యుసి ముందు హాజరు పరచడం జరిగిందని, ఆ తర్వాత బాలికను అక్కడి బాలసదనంకు తరలించారని సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ తెలిపారు. ఇదిలా ఉండగా గతంలో కూడా ఒకసారి ఈ బాలికను బాలసదనానికి తరలించగా అక్కడి నుండి తిరిగి వచ్చిందని, ఆ తర్వాత కొంతకాలం రాజనపల్లి పాఠశాలలో చదువుకొని ప్రస్తుతం గ్రామంలో పట్టించుకునేవారు లేక అనాథగా ఉంటున్నట్లు తెలిసింది.

# అంతా రైట్ రైట్..

**మా సార్ అండగా ఉండగా మీతో ఏంది..! రేషన్ బియ్యం దందాలో గప్‌చుప్ చేశాం.. గోప్యంగా కొంతమందికి తేల్చేసిన మిల్లర్‌ల నిర్వాహకులు.! దందా మాత్రం ఆగేదేలేదని తేల్చుతున్న వైనం.. మిన్నకుండి పోతున్నా జిల్లా అధికార యంత్రాంగం**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రేషన్ బియ్యం దందా దళారుల మాటున జోరుగా నడుస్తోంది. గతంలో మహారాష్ట్రకు రేషన్ బియ్యంను సరఫరా చేసే దళారులు కొత్త దందాను ఎంచుకొని సోమ్ము చేసుకుంటున్న విషయాలను గత నాలుగు రోజులుగా అనేక వార్తలను 'ప్రభాతవార్త' రాస్తు పాఠకులకు, ప్రజలకు చేరవేస్తోంది. ఇప్పటికే ఇట్టి రేషన్ బియ్యం దందాలో రేపు ఏంటి ఎల్లుండి ఏంటి అనే ఆత్రుతతో ప్రజలు ఓవైపునా మరోవైపునా దళారీ దందదారులు వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. రేషన్ బియ్యంను రీసైక్లింగ్ చేయడంలో మిల్లర్లు అదే పనిగా పెట్టుకొని ఉంటున్నారని సమాచారం. రేషన్ బియ్యంను అక్రమంగా తరలించకుండ ఉండేందుకు సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడంలో విఫలం అయ్యారని తెలుస్తోంది. ఏది ఏమైనా కానీ రేషన్ బియ్యం దందాలో మిల్లర్‌లపై ఆకస్మీక తనిఖీల పేరిట ఉడుత భక్తిలాగా మాత్రమే అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని కానీ ఉన్నతస్థాయి అధికారులు నిర్వీరమంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించినా కానీ పట్టుమని రెండు, మూడేసి సార్లు జిల్లాలో మిల్లుల తనిఖీలు జరుగలేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే రేషన్ బియ్యాన్ని మిల్లర్లు అక్రమంగా వివిధ రూపాలల్లో కొనుగోలు చేసి ఏంచక్క రీసైక్లింగ్ చేస్తూ లక్షలు, కోట్ల రూపాయాలల్లో దోచుకుంటు పబ్బం గుడపుతున్నారని విశ్వసనీయ సమాచారం. అంతేగాకుండా ఇందుకు వీరికి ప్రోత్సహిస్తున్న సంబంధిత శాఖ ఓ అధికారి అండదండలు మెండుగా ఉన్నాయని చర్చించుకోవడం గమనార్హం. అదే అధికారి స్ట్రిక్ట్‌గా ఉంటే ఈదందా ఇలా జిల్లాలో జరుగదేమో అనే కోణంలో జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే అట్టి అధికారి సంబంధిత రేషన్ బియ్యం దళారీలతో వాట్సప్ కాల్‌లతో మాట్లాడుతూ ఎలాంటి తన విషయాలు బయటకు రాకుండా ఉండేందుకు తన పాట్లు తాను పడుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కానీ నిజం కాస్తో కూస్తో ఆలస్యంగానైనా తెలుస్తోంది అనే వాస్తవ కోణంలో ఆ అధికారి ఉంటున్నట్లు అప్పటికీ తాను బదిలీ కూడా అయితానేమోనని భింకంగా ఉంటూ ఓవైపు భయంతోనే మరోవైపునా దళారుల పట్ల గంభీరంగా ఉంటూ రేషన్ దందాలో ప్రత్యక్ష, పరోక్ష రూపకంగా దళారులకు అండదండలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక రైడ్స్ చేపట్టి రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి సంబంధీకులపై శాఖపరంగా చట్టపరంగా చర్యలు చేపట్టడంతో పాటు అక్రమంగా కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రజాధనం నిర్వీర్యమై పోతుంటే కాపాడుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# చైర్మన్ మా గోడు పాటించుకోరా

**మార్కెట్‌లోకి అనుమతించాలని రైతుల ధర్నా**

మహబూబాబాద్ బ్యూరో , మార్చ్ 6,ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం రైతే రాజు అని చెబుతూ మరో వైపు అందుకు భిన్నంగా వ్యవహారిస్తు అధికారులు రైతులను తీవ్ర ఇబందులకు గురి చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్కు రైతులు గురువారం తమ సరకులను తీసుకరాగా మార్కెట్ అధికారులు రేపు సెలవు ఉందని లోనికి అనుమతించక పోవడం తో రైతులు అగ్రహించి మార్కెట్ ఎదుట ధర్నాకు దిగారు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇప్పుడు మార్కెట్ బంద్ అంటే ఎలా అని రైతులు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కిలో మీటర్ మేర మిర్చి సరకు లోడు తో వచ్చిన వాహనాలు నిలిచి పోయాయి. సంవత్సర కాలంగా ఎన్నో అటుపోట్ల ను ఎదుర్కొని పంట పండించి తీరా మార్కెట్ కు తీసుకొస్తే మార్కెట్ బంద్ అంటూ తాళం వేయడం విడ్డురంగా ఉందని తాము దూర ప్రాంతాల నుండి వచ్చామని రైతులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శి వివరణ : మిర్చి సరకు గురువారం అధికంగా రావడం తో మార్కెట్ యార్డ్ సరిపోక పోవడం, నిన్న మొన్న వచ్చిన సరకు కంట కాకపోవడం, మార్కెట్ లో స్థలం సరిపోక పోవడం తో గేటు కు తాళం వేశామని తెలిపారు.

# విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

**పదవుల నిర్వహణలో మహిళలే సమర్ధవంతంగా రాణించగలుగుతారు. కేయూ వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శార ద**

వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 06 ప్రభాతవార్త :

పదవుల నిర్వహణలో మహిళలే సమర్థవంతంగా రాణించగలుగుతారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో గురువారం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భిక్షాలు అద్యక్షతన ముందస్తు మహిళా



దినోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి లు ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ అడ్మినిస్ట్రేషన్ లో మహిళా అధ్యాపకులు ఉన్నారని అందువలన మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మహిళా అన్ని రంగాలలో రాణించాలని, మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యం అన్నారు. విశిష్ట అతిదిగా విచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలు మల్టీ టాస్కర్స్ అన్నారు, మహిళ లు ధైర్యంగా, డైనమిక్ గా ఉండాలి అన్నారు, విజయానికి షార్ట్ కట్స్ లేవు అన్నారు, తెలివితేటల జాగ్రత్త గా వాడుకోవాలి అన్నారు, విజయ పధాన్ని ఎంజాయ్ చేయాలని అన్నారు, తల్లితండ్రులను మరువవద్దని అన్నారు, ప్రపంచాన్ని శాసించే స్థాయి కి భారతీయ యువత ఉందని అన్నారు, భారతీయ సంప్రదాయాలను, కట్టు బాట్లను గౌరవించాలి అన్నారు. విజయం ఒక మానసిక స్థితి అన్నారు. మరో అతిధిగా విచేసిన పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ మాట్లాడుతూ మహిళల్లో మానసిక స్థిరత్వం ముఖ్యం అన్నారు, టెక్నాలజీ అబివృద్ధి క్రమం లో చాల జాగ్రత్త వ్యవహరించాలి అన్నారు, విశ్రాంత తెలుగు విభాగ ఆచార్యులు ఆచార్య కాత్యాయనీ విద్మేహి మాట్లాడుతూ శ్రామిక వర్గాల పోరాట పలితమే మహిళా దినోత్సవం అన్నారు, సంఘటితం గా స్త్రీ వాద హక్కులను పరిరక్షించుకోవాలి అన్నారు, మహిళలు ప్రశ్నించేతత్వం పెంచుకోవాలి అన్నారు, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. స్వప్న కన్వీనర్ గా వ్యవహరించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రాయితీ కల్పన

**ఈనెల 31లోపు దరఖాస్తుదారులకు అవకాశం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్, పట్టణ ప్రణాళిక, పంచాయతి అధికారులతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు,



పంచాయతిల పరిధిలో పంచాయతి అధికారులు సమన్వయంతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియకు చెల్లించు మార్కెటింగ్ ఫీజు చెల్లిస్తే దరఖాస్తు దారులకు 25 శాతం రాయితి అవకాశం కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తు దారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ సిటిజన్ యాప్ https://lrs.telangana.gov.in నుండి చెల్లింపు చేసిన దరఖాస్తు దారులకు మాత్రమే ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, పంచాయతి కార్యాలయ ఏఓ బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ యుగంలో కేసుల ఆన్లైన్ ఫైలింగ్ అతిముఖ్యం

**కేసుల ఆన్లైన్ ఫైలింగ్ పై శిక్షణ**

**జిల్లా జడ్జ్, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి అనే అంశాల మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని, మరియు ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి గారు అన్నారు. రిసోర్స్ పర్సన్లు అఖిల్ రెడ్డి, రవీందర్ రెడ్డి పి. పి. టి. ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, స్పెషల్ పి. పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ, న్యాయవాదులు ఆనంద రావు, కనపర్తి కవిత, రవీందర్ , రజినీకాంత్ , ఎన్. ప్రశాంత్, ములుగు కోర్టు న్యాయవాదులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్

పరకాల మార్చి 6 (ప్రభాత వార్త )

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎఫ్ జె గార్డెన్ లో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండి శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పూర్తి చేసిందన్నారు. దీనితో పాటు ఎస్సి వర్గీకరణపై అసెంబ్లీ లో తీర్మానం చేసిన నిర్ణయాన్ని ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు.



ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ చందుపట్ల రాజిరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ సోదా అనిత రామకృష్ణ, శ్రీ కుంకుమేశ్వర ఆలయ కమిటీ ఛైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, సీనియర్ నాయకులు చిన్నాల గోనాథ్, ఒంటెరు రామూర్తి, మడికొండ సంపత్ కుమార్, రంజాన్ అలీ, పావుశెట్టి వెంకటేశ్వర్లు , డాక్టర్. మడికొండ శ్రీను, బుర్ర రాజమౌళి గౌడ్, పంచగిరి జయమ్మ, బండి శ్రీధర్, పాలకుర్తి శ్రీనివాస్, గొట్టె రమేష్, బండి రాజేందర్, బండారి జయపాల్, వీర్ల శంకర్, బొజ్జం రాకేష్, డిండిగాల రజినికాంత్, బొజ్జం శరత్, ఎకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడం ఎస్ఎఫ్ఐ ఉద్దేశం

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్

పరకాల మార్చి 6 (ప్రభాత వార్త )

విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడం ఎస్ఎఫ్ఐ ఉద్దేశమని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని శారద విద్యాలయ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, మల్లక్క పేట లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు. అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాలలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం బలోపేతంకై విద్యా విధానాన్ని అమలు చేయాలని అధ్యయనం పోరాటం నినాదంతో ఏళ్ళప్పుడు పోరాటాలే కాకుండా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంగానే ప్రతి సంవత్సరం టెన్త్ టాలెంటెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థులంతా తమ తల్లిదండ్రుల ఆశయాలను గురువుల ఆధ్వర్యంలో చదువుకొని పైకెదగాలని అన్నారు. సమాజంలోని సామాజిక రుగ్మతలకు అసమానతలకు వ్యతిరేకంగా వాటి పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల స్థాయి మొదటి బహుమతి గెలుచుకున్న శారద హై స్కూల్ విద్యార్థి నేరెళ్ల వంశీ, రెండవ బహుమతి మల్లక్కపేట గురుకుల పాఠశాల విద్యార్థి శ్రీజ లకు శాలువాతో సత్కరించి పరీక్ష ప్యాడ్, షీల్డ్ ను బహూకరించారు. అలాగే పాఠశాల స్థాయి లో పాల్గొన్న వివిధ విద్యార్థులకు లిటిల్ ఫ్లవర్ స్కూల్, ఎల్ సిరి, ఎస్స .ర్ స్కూల్, టి దీప్తి, గర్ల్స్ హై స్కూల్ కీర్తన, ఆత్మకూర్ సోషల్ వెల్ఫేర్ ఎం త్రివేణి, శారదా స్కూల్ షేక్ హసన్, బాయ్స్ హై స్కూల్ రవితేజ, బాలాజీ స్కూల్ జి. సాయి దృతి, చైతన్య స్కూల్ రక్షిత లను గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధు చేతుల మీదుగా అలాగే పాఠశాల ఉపాధ్యాయుల చేతులమీదుగా పరీక్ష ప్యాడ్, షీల్డ్ లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, ఉపాధ్యాయులు పుష్ప, రమాదేవి, సాంబయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల మార్చి 6 (ప్రభాత వార్త )

అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకై చర్యలు తీసుకుంటామని పరకాల శాసనసభ్యుడు రేవురి ప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం పరకాల నియోజకవర్గం లోని గీసుకొండ మండలం కొనాయమాకుల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణం చేసుకునేందుకు పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని అతి నిరుపేదలైన ప్రజలకు మొదటి విడతగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో ప్రాధాన్యత క్రమంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందిస్తూ, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందనుందని, ఈ నిధులను నాలుగు విడతల్లో ప్రభుత్వం ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజురుచేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మార్చి 8న జరిగే ప్రపంచ మహిళా దినోత్సవం విజయవంతం చేయండి.

### మహిళల హక్కుల కోసం మహిళలు సంఘటితం కావాలి

### మాదం పద్మజాదేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

మార్చి 6, ప్రభాతవార్త బాలసముద్రం :

గురువారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ మహిళా సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి అధ్యక్షతన ప్రెస్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజదేవి మాట్లాడుతూ ఈ నేల 8వ, తేది రోజున ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు హన్మకొండ, వడ్డేపల్లి రోడ్, కనకదుర్గ కాలనీ వైష్ణవి బ్యాంకట్ హాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన ఉత్తమ మహిళలను మేమంటో, శాలువతో ఘనంగా సత్కరించునట్లు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య గారు, వరంగల్ గ్రేటర్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు, విశిష్ట అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గారు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి మణి మంజరి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హాజరుకానున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుండి బీసీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం సభ్యులు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మలా శోభరాణి, జిల్లా బీసీ మహిళా నాయకురాలు బూర్గుల ప్రమదదేవి పర్స హైమ, సూర స్రవంతి, నాయిని సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## హనుమంతు ముదిరాజ్ జాక్ లో చేరడం పట్ల హర్షం వ్యక్తం

మార్చి 6, ప్రభాత వార్త బాలసముద్రం :

యావత్ కార్మిక లోకానికి తెలియ జేయునది ఏమనగా జాక్ ఆహ్వానం మేరకు, కార్మిక ప్రయోజనాల దృష్ట్యా టి జే ఎం యు ప్రధాన కార్యదర్శి కె



హనుమంతు ముదిరాజ్ జాక్ లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తుంది అని జాక్ నాయకులు అన్నారు ఈరోజు హైదరాబాదులోని ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జాక్ నాయకులను డీజే ఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే హనుమంతు ముదిరాజ్ కలిశారని జాక్ నాయకులు అన్నారు మిగిత సంఘాలు కూడా పునరాలోచన చేసి ,కార్మిక ప్రయోజ నాలను కాపాడడానికి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి, సమ్మె విజయవంతం చేయడానికి జాక్ తో కలిసి పని చేయడానికి ముందుకు రావాలని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఒక ప్రకటనలో తెలియజేసింది.

## నూతన వధూవరుల ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాయపర్తి ప్రభాతవార్త మార్చి 6

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ రోజు రాయపర్తి మండలం,



కొత్తూరు గ్రామానికి చెందిన దొమ్మటి పద్మనారాయణ గౌడ్ కుమారుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు రాజేందర్ గౌడ్ సుప్రియ ల వివహామహోత్సవా వేడుకలో పాల్గొని వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన. కాంగ్రెస్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డీ తొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హమ్య నాయక ,రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు చెరుకూరి నాగేశ్వరరావు మండల ముఖ్య నాయకులు మాందాటి సుదర్శన్ రెడ్డి, చెవ్వ కాశి నాదం గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ మండల యూత్ నాయకులు చంద్రమోళి మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో బిజెపి సంబరాలు....

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల పార్టీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారుఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచినఅభ్యర్థి అంజిరెడ్డి గెలుపు పునాదిరాళ్లను తవ్వారనిఅన్నారు రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ తెలంగాణలో జెండా ఎగరవేస్తారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకులు ఎర్రగోళ్ల శ్రీనివాస్ కంచర్ల శంకరయ్య ముష్క వెంకటేష్ యాదవ్ సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు బూర్గుల రామారావు మండల ఉపాధ్యక్షులు పెరుగు మధు స్థానిక మాజీ సర్పంచ్ నిరంజన్ రెడ్డి జనగాం కిష్టయ్య ఎర్రగొల్ల రాజు లచ్చిరెడ్డి భాస్కర్ రావు మొదలవారు పాల్గొన్నారు

